

## ఇరిగేషన్ హస్తం చెరువుకు గండం

2లో

వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 12, జూన్ 2026 16 పేజీలు















## పురుడు పోసుకుంటున్న కబ్జాలు

**రాంగోపాల్ పూర్‌లో తిరిగి భూకబ్జాలు**

**ఏళ్ళు గడుస్తున్నా దస్తావేజులు మారుస్తూ మోసాలు**

**అక్రమ కట్టడాలకు పాల్పడుతున్న కొత్త వ్యక్తులు**

**కబ్జాదారులను అడ్డుకున్న బాధిత కుటుంబాలు**

**స్టేషన్ మెట్లెక్కిన రాంగోపాల్ పూర్ ల్యాండ్ పంచాయితీ**

వరంగల్ క్రైం 11 ప్రభాతవార్త : సంవత్సరాలు గడిచినా భూకబ్జాదారులు రకరకాల రూపాలు ఎత్తి ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దస్తావేజులను మారుస్తూ వ్యక్తులను మారుస్తూ భూములపై అక్రమ నిర్మాణాలకు ప్రయత్నం చేస్తున్నారు.



2లో



## డ్రైవర్స్ కాలనీ అడ్డాగా నకిలీ ధృవపత్రాల ముఠా..

**మంగపేటలో తీగ లాగితే భద్రాచలంలో కదిలిన డొంక..**

**కేటుగాళ్లకు షెల్టర్ గా భద్రాచలం డ్రైవర్స్ కాలనీ..**

**మంగపేట రెవెన్యూ కార్యాలయంలో భారీ భూ కుంభకోణం..?**

**నకిలీ ధ్రువపత్రాల ముఠాలతో జూనియర్ డాక్టర్ చట్టాపట్టాల్..**

**మంత్రి పేరు చెప్పి రెవెన్యూ శాఖలో పాగా..**

**నకిలీ ధ్రువపత్రాలతో చక్రం తిప్పిన గల్లీ లీడర్.**

**లేని వారసత్వానికి నకిలీ ధ్రువపత్రాల సృష్టి.**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త జూన్ 10:** ములుగు జిల్లా మంగపేట మండలంలో వెలుగుచూస్తున్న భూ వ్యవహారం ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా సంచలనంగా మారనుందనే సంకేతాలు కనబడుతున్నాయి. ఫేక్ డాక్యుమెంట్లు, నకిలీ వారసత్వ ధ్రువీకరణ పత్రాలతో అక్రమ పట్టాల మంజూరు వెనుక భారీ స్థాయిలో కాసుల బేరం జరిగిందనే ఆరోపణలు ఉన్నాయి. అక్రమ పట్టాల వ్యవహారంలో జూనియర్ డాక్టర్‌కు అక్రమంగా భూములు కట్టబెట్టేందుకు రెవెన్యూ శాఖలో మంత్రి పేరు గట్టిగా వాడుకున్నారని సమాచారం. రెవెన్యూ అధికారుల దగ్గర దౌర్జన్యంగా వ్యవహరించారనే ప్రచారం రాజకీయ, అధికార వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. మంత్రి పేరు చెప్పి రెవెన్యూ శాఖలో పాగా వేసినట్టు అనేక ఆరోపణలు ఉన్నాయి.

### తీగలాగితే డ్రైవర్స్ కాలనీలో కదిలిన డొంక..

మంగపేట తహసీల్దార్ కార్యాలయంలో ప్రారంభమైన ఈ వ్యవహారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం డ్రైవర్స్ కాలనీ వరకు విస్తరించినట్లు సమాచారం. డ్రైవర్స్ కాలనీని అడ్డాగా చేసుకుని మంగపేటకు చెందిన ఓ గల్లీ లీడర్, రెవెన్యూ శాఖలోని ఓ కిందిస్థాయి ఉద్యోగి సహకారంతో అసలు లేని వారసత్వాన్ని సృష్టించి భూముల అక్రమ మార్పిడికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. గత తహశీల్దార్ హయాంలో జరిగిన వారసత్వ పట్టా మార్పులకు ఈ జూనియర్ డాక్టర్ ముఠా అనేక ఫేక్ డాక్యుమెంట్లకి సృష్టికర్తలుగా ఉన్నట్టు టాక్.

### ప్రజాసేవ మాటల్లోనేనా..?

ప్రజాసేవ పేరుతో ప్రచారంలో ముందుండే ఈ నాయకుడు తెరవెనుక భూ వ్యవహారాల్లో, ఫేక్ డాక్యుమెంట్ తయారీలో పెద్ద ఎత్తున చక్రం తిప్పుతున్నారని గుసగుసలు వినపడుతున్నాయి. అధికార పార్టీకి చెందిన కొందరు నేతల మధ్య కూడా ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారినట్లు సమాచారం. తన స్వప్రయోజనాల కోసమే పార్టీలో ఉంటూ అనేక అక్రమాలకు బాటలు వేస్తున్నాడని, "భూములపై కన్నేసి, రెవెన్యూ రికార్డులనే మార్చేస్తున్న ఈ ఘనుడి అక్రమాలపై..?" మంత్రి దృష్టి సారిస్తే మంచిదని అభిప్రాయం ఆ పార్టీ వర్గాల్లోనే ఉంది.

### సహకార సంఘం నుంచి భూ వ్యవహారాల వరకు..

ఈ ఫేక్ డాక్యుమెంట్ తయారీ వ్యవహారంలో కీలక సూత్రధారిగా ఉన్న గల్లీ లీడర్ కుటుంబ సభ్యులపై గతంలో సహకార సంఘంలోనూ అక్రమాల ఆరోపణలు ఉన్నాయి. ఇతర రైతుల ధాన్యానికి సంబంధించిన చెల్లింపులను తమ కుటుంబ సభ్యుల ఖాతాలకు మళ్లించారనే ఆరోపణలు అప్పట్లో వినిపించగా, ఇప్పుడు భూ వ్యవహారాలు బయటపడటంతో పాత ఆరోపణలు మళ్లీ తెరపైకి వెలుగు చూస్తున్నాయి. గతంలో ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కౌలు రైతుల పేరిట తమ ఖాతాలకు మళ్ళించి పెద్ద ఎత్తున సొమ్ము చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

### అక్రమ పట్టా వ్యవహారంపై జిల్లా నిఘా, విజిలెన్స్ ఆరా..

అక్రమ పట్టాల సృష్టి వెనుక పెద్ద తలకాయలున్నాయా..? అనే ప్రశ్న ఇప్పుడు జిల్లాలో పెద్ద చర్చకు తెర లేపింది. రెవెన్యూ శాఖలో కిందిస్థాయి ఉద్యోగిగా ఉంటూ, గల్లీ లీడర్ కి దగ్గరైన ఓ సూత్రదారి పాత్ర పై నిఘా వర్గాలు కన్నేసినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై జిల్లా రెవెన్యూ అధికారులు కూడా ఆరా తీస్తున్నట్లు సమాచారం. విచారణ లోతుగా సాగితే మరిన్ని అక్రమ పట్టాలు, నకిలీ ధ్రువపత్రాల తయారీ ముఠా తో జూనియర్ డాక్టర్ కుటుంబ సభ్యులకు ఉన్న లింకులు బయటపడే అవకాశం ఉందని జిల్లాలో బహిరంగంగా చర్చించుకుంటున్నారు. మంగపేట రెవెన్యూ కార్యాలయంలో మొదలైన ఈ కథ వెనుక మరింత పెద్ద భూ కుంభకోణం దాగి ఉందా అనే అనుమానాలు రోజురోజుకూ బలపడుతున్నాయి. మంగపేట టు భద్రాచలం డ్రైవర్స్ కాలనీకి పాకిన ఈ అక్రమాల తీగ లాగితే మరిన్ని సంచలన నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.






## కాంగ్రెస్ నేతలకు దృష్టి, వినికిడి పరీక్షలు అవసరం

**అభివృద్ధి పథంలో బిజెపి దూసుకుపోతుంది**

**మోడీ పాలన ఓర్వలేకనే దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్నారు**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిద్ధం నరేష్ పటేల్**

**వరంగల్ సిటి జూన్11 ప్రభాతవార్త** భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రధానమంత్రులలో ప్రధాని నరేంద్ర మోదీ అత్యంత సుదీర్ఘ పదవీకాలాన్ని పూర్తి చేసి విజయవంతంగా కొనసాగుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా బీజేపీ శ్రేణులు, మోదీ అభిమానులు సంబరాలు జరుపుకుంటున్నారని బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిద్ధం నరేష్ పటేల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం అంతా ప్రధాని మోదీ నాయకత్వంలో సాధించిన విజయాలను గుర్తు చేసుకుంటూ ఆనందోత్సవాలు నిర్వహిస్తుంటే, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం మోదీ దిష్టిబొమ్మలను దహనం చేయడం వారి రాజకీయ అసహనానికి నిదర్శనమని విమర్శించారు. తాము సాధించలేనిది మరొకరు సాధిస్తే తట్టుకోలేని మనస్తత్వమే కాంగ్రెస్ పార్టీది. ప్రజల మద్దతుతో వరుసగా ప్రధానమంత్రిగా ఎన్నికై దేశాన్ని ప్రపంచ వేదికపై మరింత గౌరవప్రదమైన స్థానంలో నిలబెట్టిన నాయకుడిపై వ్యక్తిగత విమర్శలు చేయడం కాంగ్రెస్ నాయకుల దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. మీనాక్షి నటరాజన్ నామినేషన్ వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ తన పాత్రపై స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ అంశంలో కాంగ్రెస్ నాయకులు ప్రజలకు పూర్తి వివరాలు వెల్లడించాలని, అనంతరం బీజేపీపై ఆరోపణలు చేయాలని సూచించారు. ఇప్పుడు వాస్తవాలు బయటకు వస్తున్న నేపథ్యంలో తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి బీజేపీపై బురద చల్లే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. ఖిదొంగే దొంగను పట్టించి, మళ్లీ కాపలాదారుని తిట్టాడటఖి అన్నట్లుగా కాంగ్రెస్ నాయకుల వ్యవహారం ఉంది అని ఆయన విమర్శించారు. దేశ అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, రక్షణ రంగం, డిజిటల్ విప్లవం గురించి మాట్లాడాల్సిన కాంగ్రెస్ పార్టీ, అభివృద్ధి చర్చలకు బదులుగా ఆరోపణల రాజకీయాలకే పరిమితమైందని ఆయన విమర్శించారు. ఒకప్పుడు ఆయుధాలు కొనుగోలు చేసే దేశంగా ఉన్న భారత్, నేడు ఆయుధాలను ఎగుమతి చేసే దేశంగా ఎదిగింది. కాంగ్రెస్ పాలనతో పోలిస్తే మోదీ ప్రభుత్వ హయాంలో దేశ అభివృద్ధి వేగంగా జరిగిందని ఆయన అన్నారు. కాని ప్రజలకు మీరు ఇచ్చిన హామీలు ఎంతవరకు అమలయ్యాయో చూసుకోవాలని, రైతన్నలకు ఇచ్చిన వాగ్దానాలు ఏమైనాయని అని విమర్శించారు.

## ఇరిగేషన్ హస్తం చెరువుకు గండం

**కమిటీ సభ్యులకు ఇరిగేషన్ ఫుల్ సపోర్ట్**

**చెరువులో ఇష్టారీతిగా మొరం తవ్వకాలు**

**డంపింగ్‌లు చేసి అమ్ముతున్న వైనం**

**నాలుగు రోజులుగా సాగుతున్న దందా**

**తప్పుతోవ పట్టిస్తున్న ఇరిగేషన్**

**వరంగల్ సిటి జూన్11 ప్రభాతవార్త :** ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అప్పలోను కుంట చెరువు లో ఇష్టారీతిగా మొరం తవ్వకాలు జరిపి ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ లీడర్లు సొమ్ము చేసుకుంటున్నారు. బొల్లి కుంట గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల కోసం కమిటీ సభ్యులు రెవేన్యూ అధికారులకు వినతి పత్రాన్ని సమర్పించి, ఏలాంటి అనుమతి లేకుండానే అప్పలోను కుంట చెరువు లో నాలుగు రోజులు గా రెండు జెసిబిలు, 40 ట్రాక్టర్ల సహాయం తో ప్రక్క గ్రామాల్లో మొరం డంపింగ్ చేస్తున్నారు. గుట్టుచప్పుడు కాకుండా ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకుంటున్నారు. ఈ తతంగం వెనుక పరకాల ఎమ్మెల్యే పేరు ప్రచారం చేస్తూ కాంగ్రెస్ లీడర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొందరు చెరువు మట్టి, మొరం తవ్వకాలు జరిపి నాలుగు రోజులు గా అమ్ముకొని అక్రమంగా సంపాదిస్తున్నారు. మరి దగ్గరుండి ఇరిగేషన్ అధికారులు అండగా నిలబడి సంబంధిత పై అధికారులకు తప్పుడు సమాచారం ఇస్తూ తప్పుదోవ పట్టిస్తున్నారని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్లు 5317 డివిజన్ లో మొదటి విడుత లో 136 ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం ఇవ్వగా, అందులో కొంతమంది కట్టుకోక 25 ఇండ్ల ను అధికారులు మైనస్ చేశారు. మిగిలిన 111 ఇండ్లు లబ్దిదారులు నిర్మాణం చేపడుతున్నారు. అందులో బొల్లికుంట గ్రామానికి 53 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చారు. ఆ 53 ఇందిరమ్మ ఇండ్ల కోసం నాలుగు రోజులు గా చెరువు లో మొరం తోడుతున్నారు. 53 ఇండ్ల కు ఎన్ని వందల ట్రాక్టర్ల మొరం, మట్టి పడుతుందో ఇరిగేషన్ అధికారులు తెలుపాలని స్థానికులు మండిపడుతున్నారు. రెండు జెసిబిలు, 40 ట్రాక్టర్ల తో నాలుగు రోజులు గా సాగుతున్న మొరం దందాపై విచారణ చేపట్టాలని పలువురు కోరుతున్నారు. తప్పుదోవ పట్టిస్తున్న ఇరిగేషన్ అధికారులుఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడకుండా ఎమ్మెల్యే చొరవ తో బొల్లి కుంట అప్పలోను కుంట చెరువు లో కాంగ్రెస్ లీడర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మొరం, మట్టి తరలిస్తున్నారు. కేవలం ఇందిరమ్మ ఇండ్ల కు మాత్రమే అయిన, అదే అదునుగా భావించి కమిటీ సభ్యులు, లీడర్లు నాలుగు రోజులు గా బయటకు అమ్ముకొవడం, వేరే గ్రామాల్లో మొరం డంపింగ్ చేస్తున్నారని స్థానికులు వెల్లడిస్తున్నారు. ఈ తతంగం అంతా ఇరిగేషన్ అధికారులు, వారి సిబ్బందికి తెలిసే జరుగుతుందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఇరిగేషన్ సిబ్బంది గుండాల వెంకటేశ్వర్లు కలెక్టర్ ను, అధికారులను, లను, విలేకరుల ను తప్పుదోవ పట్టిస్తూ మొరం దందా దారులకు కొమ్ము కాస్తున్నాడని సమాచారం. చెరువు మొరం కేవలం ఇందిరమ్మ ఇండ్లకు మాత్రమే పోయాలని తెలిసి, ప్రైవేట్ వ్యక్తులకు, ప్రక్క గ్రామాల్లో మొరం డంపింగ్ చేస్తున్న వారి పైన చర్యలు తీసుకోక లేక పోవడం తో అతనిపై, ఇరిగేషన్ అధికారుల పై పలు అనుమానాలకు తావిస్తోంది.





## పురుడు పోసుకుంటున్న కబ్జాలు

**రాంగోపాల్ పూర్‌లో తిరిగి భూకబ్జాలు**

**ఏళ్ళు గడుస్తున్నా దస్తావేజులు మారుస్తూ మోసాలు**

**అక్రమ కట్టడాలకు పాల్పడుతున్న కొత్త వ్యక్తులు**

**కబ్జాదారులను అడ్డుకున్న భాదిత కుటుంబాలు**

**స్టేషన్ మెట్లెక్కిన రాంగోపాల్ పూర్ ల్యాండ్ పంచాయితీ**

**వరంగల్ క్రైం 11 ప్రభాతవార్త :** సంవత్సరాలు గడిచినా భూకబ్జాదారులు రకరకాల రూపాలు ఎత్తి ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దస్తావేజులను మారుస్తూ వ్యక్తులను మారుస్తూ భూములపై అక్రమ నిర్మాణాలకు ప్రయత్నం చేస్తున్నారు. ముందస్తు ప్రణాళికలో భాగంగానే రెవెన్యూ శాఖలో లోపాలను అనుకూలంగా మార్చుకుని డాక్యుమెంట్లను తయారు చేసుకుంటున్నారు. సమయానుకూలంగా సంబంధిత అధికారులను ప్రలోభాలకు గురిచేసి ఆక్రమణలకు పాల్పడుతున్నారు. తాజాగా వరంగల్ మండలం తిమ్మాపూర్ హవేలీ రాంగోపాల్ పూర్ గ్రామ శివారులో ఇలాంటి ఘటన చోటుచేసుకుంది. రెండు దశాబ్దాల క్రితమే సుమారు 30 మందికి పైగా ఇండ్ల నిర్మాణాల కోసం కుటుంబ అవసరాల కోసం అట్టి స్థలాలను కొనుగోలు చేసుకున్నారు. కొనుగోలు చేసుకున్న తర్వాత ప్రహరీ గోడలు తాత్కాలిక గృహ నిర్మాణాలు మున్సిపల్ శాఖ నుంచి అనుమతులు తీసుకొని ఇంటి నెంబర్లు ఏర్పాటు చేసుకున్నారు. మరికొందరు శాశ్వత నిర్మాణంలో నిర్మించుకొని అక్కడనే నివసిస్తున్నారు. ఈ క్రమంలో కొందరు వ్యక్తులు పక్క సర్వేనెంబర్ వేసుకొని ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఆ తర్వాత సంబంధం లేని వ్యక్తుల ద్వారా కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. పండగల పూట రాత్రిపూట ఎవరూ లేనిది చూసి కొందరు రౌడీ మూకల సహాయంతో కాంపౌండ్ గోడలను కూల్చి హద్దులను తొలగించారని ఆవేదన వ్యక్తం చేసారు. కొందరు వ్యక్తులు కోర్టును ఆశ్రయించగా మరికొందరు స్థానిక పోలీసులను సహాయం కోరినట్లు చెబుతున్నారు. ఎక్కడికెళ్లినా గత పదిఏళ్ల నుంచి భూకబ్జాదారులే ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోతున్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఓసారి భూముల మీదికి కొత్త వ్యక్తులచ్చి కూలగొట్టడం ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇల్లు నిర్మించిన వారిని వదిలిపెట్టి కాలి స్థలాలపై దాడులు చేస్తున్నారని బెదిరింపులకు పాల్పడుతున్నారని అంటున్నారు. ఎన్ని సర్వేలు చేసిన ఎన్నిసార్లు పంచాయతీ చేసినా కబ్జాదారులు దస్తావేజులు చేతులు మార్చుకుంటూ కొత్త వ్యక్తులతో ఇబ్బందులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని శాశ్వత పరిష్కారం చూపించాలని కోరుతున్నారు. లేకుంటే రకరకాల వ్యక్తులతో జీవిత కాలం ఇలాంటి భయభ్రాంతులకు గురిగాల్సిన పరిస్థితిలే ఉంటాయని ఆవేదన చెందుతున్నారు.

## ఏబీవీ ప్రభుత్వ డిగ్రీకళాశాల ఆధ్వర్యంలో ప్లాస్టిక్‌వ్యర్థాలపై ర్యాలీ



**జనగామ టౌన్, జూన్ 11 ప్రభాతవార్త :**

ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(ఏ)లో ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సిద్దిపేట రోడ్డులోని గీతానగర్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలపై గురువారం అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకై సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లను వాడకూడదని సూచించారు. మన దైనందిన జీవితంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లకు బదులుగా వివిధ ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని విద్యార్థులు సోషల్‌మీడియాలో వీడియోలను పోస్ట్ చేశారని ఇన్‌చార్జి లక్ష్మిఅనురాధ తెలిపారు. కార్యక్రమంలో హైదరాబాద్ తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలిసహాయ పర్యావరణ శాస్త్రవేత్త అయిన పి.నరసింహ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేయగా, అధ్యాపకులు, అధ్యాపకేతరులు,విద్యార్థులు, ఎన్‌సిసి విద్యార్థులు, సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు.

## ప్రశాంతంగా మండల సమావేశం

**కొడకండ్ల, జూన్ 11 ప్రభాతవార్త:**



కొడకండ్ల మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శంకర్‌నాయక్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన మండలసమావేశం ప్రశాంతంగా ముగిసింది. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సమస్యలే ఎజెండాగా అన్ని ప్రభుత్వశాఖల అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో ఆయాగ్రామాల్లో ఆయాశాఖల పనితీరును సమీక్షించారు. ఏపీఎం నర్సయ్య మాట్లాడుతూ ఈసారి మండలకేంద్రంలో కొత్తగా మంజూరైన మక్కలకొనుగోలు కేంద్రంలో ఇప్పటివరకు మొత్తం 7168 క్వింటాళ్ల ముక్కలను కొనుగోలు చేసినట్లు తెలిపారు. ధాన్యంకొనుగోలు చివరిదశకు చేరుకుందన్నారు. సీడీపీవో విజయచంద్రిక మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు వేసవిసెలవులు ఉన్నా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందజేస్తున్నట్లు తెలిపారు. చెరువుముందు తండాలో అంగన్వాడీ టీచరు, ఆయాలేరని రానున్న విద్యాసంవత్సరంలో వారిని నియమించాలని సర్పంచ్ తుకారాంకోరారు. తాముగ్రామంలో స్వచ్ఛందంగా బడిబాట కార్యక్రమం నిర్వహిస్తే మొత్తం 42మంది చిన్నారులను అంగన్వాడీలో చేర్చడానికి తల్లిదండ్రులు సుముఖత వ్యక్తంచేశారని, తమగ్రామంలో అంగన్వాడీ భవనం కూడా ఉందని అందువల్ల ఒకటీచరు, ఒక ఆయాను పంపినట్లైతే చిన్నారులకు విద్యలో తొలిమెట్టు పడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో అనిల్‌బాబు, ఎంపీవో వెంకటేష్, ఏవో శ్రీనివాస్ రెడ్డి, ఐసీడీఎస్ సూపర్వైజర్ సరళ, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, పలుశాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిపై దృష్టిసారించండి



**నర్మెట, జూన్ 11 ప్రభాతవార్త :**

అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాలను అభివృద్ధి చేయాలని ఎంపీడీవో కావ్యశ్రీనివాస్ అన్నారు. ప్రజాపాలన ప్రగతినివేదికలో భాగంగా కొడకండ్ల మండలపరిషత్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో ఆయాశాఖల అధికారులకు ఎంపిడిఓ దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా రసాయన ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రియ ఎరువులు వాడాలని, బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోని చేర్పించాలని వ్యాధులు ప్రబలకుండా పశువులకు ముందస్తు టీకాలు వేయించాలని, పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలని, మహిళలు అన్ని రంగాలలో రాణించి అభివృద్ధి చెందాలని, తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా చేయాలని, పర్యావరణానికి హానికరంగా మారిన ప్లాస్టిక్‌ను నిషేధించాలని పలువురు అధికారులు కార్యదర్శులకు ప్రజాప్రతినిధులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ ఉప్పగల సంపత్‌కుమార్, సర్పంచులు బోలగానిరేఖ, బానోత్ బాలాజీ చెవులకుమార్ భూక్యశంకర్ నాయక్, లింగాల హైమా, రమేష్, పండుగ జ్యోతి, ఎంఈఓ మడిపల్లి ఐలయ్య, డాక్టర్ సుకన్య, డిటి కురికాల వేణు, ఏపీఎం బోర్డు ప్రమీల, ఏపీఓ బి.రమాదేవి, ఏఈఓ కన్నయ్య, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సిద్దేశ్వరస్వామి దేవస్థానం వేలంప్రకటన



**బచ్చన్నపేట, జూన్ 11 ప్రభాతవార్త:**

శ్రీ సిద్ధేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో దేవాలయానికి చెందిన వివిధ ఆదాయ వనరుల నిర్వహణకోసం బహిరంగవేలం నిర్వహించనున్నట్లు కార్యనిర్వాహణాధికారి చిందం వంశీ తెలిపారు. దేవస్థానం ప్రాంగణంలో ఈనెల 12న ఉదయం 12గంటల నుంచి బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వేలంలో పాల్గొనదలచిన వారు నిర్ణీత డిపాజిట్ మొత్తాన్ని చెల్లించి హాజరుకావాలని సూచించారు. వేలానికివచ్చే కొబ్బరి, పూజాసామగ్రి విక్రయహక్కు – ధరావత్తు రూ.2లక్షలు లడ్డూ, పులిహోర ప్రసాదాల తయారీ, విక్రయహక్కు – ధరావత్తు రూ.50వేలు తలనీలాల (ముడిజుట్టు) సేకరణ హక్కు – ధరావత్తు రూ.1.50లక్షలు వాహనాల పార్కింగ్ నిర్వహణ హక్కు – ధరావత్తు రూ.50వేలు ప్రతిఅంశానికి రూ.1,000 డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని అధికారులు తెలిపారు. దేవస్థానం నిబంధనల ప్రకారం అత్యధికధర పలికిన వారికి హక్కులు కేటాయించబడతాయని, వేలంప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. వేలంద్వారా పొందిన హక్కులు 2026-27 కాలానికి వర్తిస్తాయని తెలిపారు. వేలంలో పాల్గొనేవారు గుర్తింపు పత్రాలతో హాజరుకావాలని, పూర్తివివరాల కోసం దేవస్థానం కార్యాలయాన్ని సంప్రదించాలని దేవస్థానం అధికారులు కోరారు.

## నేరాలు-దారుణాలు

## నల్లబెల్లి సర్పంచ్‌ల ఫోరం ఎన్నిక



**నల్లబెల్లి, జూన్ 11, ప్రభాతవార్త**

నల్లబెల్లి మండల సర్పంచ్ ఫోరాన్ని గురువారం నియమించినట్లు వారు పేర్కొన్నారు. అధ్యక్షులుగా పులి రమేశ్ (దస్తగిరి పల్లె) ప్రధాన కార్యదర్శిగా జాటోతు రవి చిన్న (బజ్జుతండా), వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మచ్చిక రవి, కోశాధికారి మంద సుజాత రాజిరెడ్డి, ఉపాధ్యక్షులుగా దండెం సంపత్, కస్తూరి విజయలక్ష్మి రవి, ప్రచార కార్యదర్శి నాగేల్లి జ్యోతి ప్రకాష్, మీడియా ఇంచార్జిగా సపావట్ కవితా దేవ్ సింగ్, సంయుక్త కార్యదర్శిగా పాడియా రజిత మోతిలాల్, సహాయ కార్యదర్శిగా అర్రేమ్ సాంబయ్య, ముఖ్య సలహాదారులుగా ఊటుకూరి అశోక్, పల్నాటి మూర్తి, కార్యవర్గ సభ్యులుగా కెలోతు రాజ్ కుమార్,పురం భాస్కర్,భదావత్ మంజూలలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఉప సర్పంచ్ ల ఫోరం మండల కమిటీ ఎన్నిక

**చెన్నారావుపేట, జూన్ 11,ప్రభాతవార్త**




చెన్నరావుపేట మండల ఉప సర్పంచుల ఫోరమ్ నూతన మండల కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు దండు రమేష్ అధ్యక్షతన వివిధ గ్రామాల ఉపసర్పంచ్ సమావేశం అయ్యారు. ఫోరం నూతన అధ్యక్షుడిగా అమీనాబాద్ గ్రామ ఉప సర్పంచ్ యువజన కాంగ్రెస్ మండల అస్యక్షుడు బండి హరీష్‌ని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అలాగే వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మంతుర్తి అన్వేష్, ప్రధాన కార్యదర్శిగా మెరుగు బాబు, అధికార ప్రతినిధిగా కక్కర్ల రజిత, కోశాధికారిగా దొంతి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా చాపల మధుకర్, లింగాల సారంగం, సహాయ కార్యదర్శులుగా బానోతు రవి,కార్యదర్శులుగా భూక్య హరీష్,బాదావత్ బిక్షపతి,ధారావత్ కవిత లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ ఏకగ్రీవంగా కమిటీని ఏర్పాటు చేసుకోవడం ఎంతో శుభ సూచకమన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో గ్రామాల అభివృద్ధికి పాటుపడతామన్నారు.ఎన్నికకు సహకరించిన వివిధ గ్రామాల ఉపసర్పంచ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు,బోడ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించిన మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్

**చెన్నారావుపేట, జూన్ 11,ప్రభాతవార్త**

చెన్నారావుపేట మండలం అమినాబాద్ మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఇంప్రూవ్మెంట్ రాసి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ప్రిన్సిపాల్ చిట్టె జ్యోతి,ఉపాధ్యాయ బృందం అభినందించారు.మొదటి సంవత్సరం బైపిసిలో 440 మార్కులకు గాను 434 మార్కులు సాధించిన సోమా లక్ష్మిగణేష్,ఎంపీసీలో 470కి గాను 458 మార్కులు సాధించి న మెండే వినయ్, ంపీసీలో 470కి గాను 455 మార్కులు సాధించి నా భూక్య నవీన్,ఎంపీసీ లో 470కి గాను 440 మార్కులు సాధించిన మన్నెం స్రవంతి, సీఈసీ లో 500మార్కులకు గాను 337 మార్కులు సాధించిన ఆవుల హారికని పాఠశాల ప్రిన్సిపల్‌తోపాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## గెస్ట్ లెక్చరర్ పోస్టుల దరఖాస్తులకు ఆహ్వానం

**కొడకండ్ల, జూన్ 11 ప్రభాతవార్త:**

కొడకండ్ల మండలకేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో రానున్న విద్యాసంవత్సరంలో విద్యార్థులకు బోధించడానికి గెస్ట్‌లెక్చరర్‌లు కావాలని, అర్హులైనవారు ఈ నెల 15వ తేదీలోగా విద్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ప్రత్యేక అధికారి జ్యోతి తెలిపారు. ఆమె మాట్లాడుతూ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ (ఎంఎల్‌టి)లో సబ్జెక్ట్‌లు బోధించుటకు ఎంఎస్సీ బయోటెక్నాలజీ/ఎంఫార్మసీతో పాటు బీఈడీ కలిగి ఉండాలని తెలిపారు. ఆంగ్లం బోధించడానికి ఎంఏ ఇంగ్లీష్, బీఈడీ కలిగి ఉండాలని సూచించారు. స్థానికులకు ప్రాధాన్యత ఉంటుందని వివరించారు. ఇంకాఏమైనా సందేహాలు ఉంటే విద్యాలయంలో సంప్రదించాలని ఆమెకోరారు.

## ప్రయాణీకుల సౌకర్యాల కల్పనలో సమన్వయంతో పనిచేయాలి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాల కల్పన విషయంలో అన్నివిభాగాలూ సమన్వయంతో పనిచేయాలని టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి అధికారులను ఆదేశించారు. జనగామ బస్టాండ్‌ను నాగిరెడ్డి గురువారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాల కల్పనవిషయంలో అన్నివిభాగాలూ సమన్వయంతో పనిచేయాలని టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి అధికారులను ఆదేశించారు. బస్టాండ్లలో శుభ్రత, తాగునీటి సౌకర్యం, కుర్చీలు, మరుగుదొడ్లు, భద్రతాఏర్పాటు అంశాలపై సమీక్షించారు. దూరప్రయాణాలు



సాగించే ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన వాతవరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రయాణికులతో మాట్లాడి వారికి కల్పిస్తున్న ఉచితబస్సు, వారికి కల్పిస్తున్న సౌకర్యాలగురించి అడిగి తెలుసుకున్నారు. బస్‌స్టేషన్‌ని తనిఖీచేసిన



తర్వాత ఉద్యోగులతో కలిసి ముచ్చటించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, కరీంనగర్ జోన్, శ్రీ సోల్మన్, రీజినల్ మేనేజర్, వరంగల్ ఎస్.భవానిప్రసాద్, డిప్యూటీ రీజినల్ మేనేజర్, వరంగల్, కె.భానుకిరణ్, డిపో మేనేజర్ ఎం. ఉష, విజిలెన్స్ సెక్యూరిటీ ఆఫీసర్, కరీంనగర్, శ్రీభవ్‌రావు పాల్గొన్నారు.

# రాజకీయ ఉనికి కోసమే పుట్ట మధు తాపత్రయం

**రక్త చరిత్రను మరిచి రాజ్యాంగ రాజకీయమా..**
**మంథనిలో అలజడి సృష్టిస్తే ఊరుకోం..**
**ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకరి రాజబాబు..**



**మహాదేవపూర్, జూన్ 11, ప్రభాతవార్త** అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి కుటుంబ సమస్యలతో ఆత్మహత్య చేసుకుంటే వారి కుటుంబ సభ్యులు పుట్ట మధు అనుచరుడు పై పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. అది తట్టుకోలేక బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు తన స్వంత యూట్యూబ్ ఛానల్ లో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ... కుటుంబ సభ్యులను మనోవేదనకు గురి చేయడం సమంజసం కాదని మహాదేవపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకరి రాజబాబు ప్రకటనలో తెలిపారు. పుట్ట మధు అనుచరుడు పై పోలీసులు చట్టబద్ధంగా కేసు నమోదు చేస్తే పుట్ట మధు జీర్ణించుకోలేక మంథనిలో హంగామా సృష్టించారని అన్నారు. గత బిఆర్ఎస్ పార్టీ పదేళ్లపాటు అధికారం ఉన్న సమయంలో రక్తపాతం సృష్టించిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీ, పుట్ట మధువి కాదా అని వారు ప్రశ్నించారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పోలీసులను ఏ విధంగా వినియోగించుకున్నారో మంథని ప్రజానీకానికి తెలుసని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రశాంతంగా ఉన్న మంథనిలో అలజడి సృష్టించి రాజకీయ ఉనికిని కాపాడుకోవాలని పుట్ట మధు తాపత్రయం పడుతున్నారని, మళ్లీ ఎమ్మెల్యే కావాలనే అత్యాశతో రక్తపాతం సృష్టించిన చేతులతో పవిత్రమైన రాజ్యాంగాన్ని చేతబట్టుకొని పుట్ట మధు రక్తపాత రాజకీయానికి తెరలేపారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. పదేళ్లలో ఒక ఇల్లు నిర్మించడం చేతకాని బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం మంథని నియోజక వర్గంలో పేదలు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటుంటే అది చూసి ఓర్వలేక ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు పై వ్యక్తిగత విమర్శలు చేస్తే రాజకీయ సమాధి కడతామని హెచ్చరించారు, సమావేశంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మాచర్ల అరుణ్ కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిట్టూరి నగేష్, మైనార్టీ మండల నాయకులు ఫరీద్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు పానేం శ్రీనివాస్, సీనియర్ నాయకులు కొండ్ర రాజబాబు గౌడ్ తదితరులు ఉన్నారు.

# అసెంబ్లీ వరకు వెళ్తేనే

## 21 ఏళ్ల కల సహకారం. ..

**అప్పటి నుండి పట్టాల పొంది నిరీక్షణ.**
**..ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో హద్దులు కేటాయింపు.**
**..లబ్ధిదాల ముఖాల్లో వెల్లివిరిసిన ఆనందం.**
**..ఈ ఘనత ఎమ్మెల్యే సత్తన్నదే అని ప్రశంసలు..**
**..చేతులెత్తి మొక్కుతున్న ఎస్సీ లబ్ధి దారులు.**



**చిట్యాల, జూన్ 11 ప్రభాతవార్త:** ఇరవై ఒక్క ఏళ్లుగా ప్రభుత్వం నుండి అంది వచ్చిన నివేశన స్థల కళ అసెంబ్లీలో చర్చ అనంతరం నేటితో ముగిసింది. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక చొరవ చూపడం వల్లే తమ కల సాకారం అయిందని లబ్ధిదారులు ఎమ్మెల్యేకు చేతులెత్తి నమస్కరిస్తున్నారు. పట్టాలు పొంది కళ్ళల్లో ఒత్తులు వేసుకొని ఎదురు చూశామని లబ్ధిదారులు చెబుతున్నారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్ర శివారు వెంకట్రావుపల్లి (సి) కాలనీవాసులకు 2005లో మండల కేంద్రానికి చెందిన ఓ రైతు నుండి ప్రభుత్వం నివేషణ స్థలాల కోసం ఎల్పీఎస్ పథకం ద్వారా 5 ఎకరాల భూమిని కొనుగోలు చేసి 110 మంది లబ్ధిదారులకు పట్టాలు అందించారు. భూమిని హద్దులు పెట్టే క్రమంలో పట్టేదారు రైతు అడ్డుపడుతూ వచ్చినట్లు చెప్పారు. రెండు దశాబ్దాల కాలంగా పట్టాలు పొంది నివేశన స్థలాల కోసం ఎదురుచూసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. ధర్నాలు, రాస్తారోకాలు, కోర్టులు, పోలీస్ స్టేషన్ లను ఆశ్రయించామని, జిల్లా కలెక్టర్, ఆర్డీవో కార్యాలయాలు తిరిగి , తిరిగి వేజారి పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో తమ గోడును ఎమ్మెల్యే గంట సత్యనారాయణరావు కు పలుమార్లు విన్నవించామని చెప్పారు. ప్రభుత్వం కొనుగోలు చేసి ఇచ్చిన నివేషణ స్థలాలకు మోక్షం లేకుండా పోయిందని ఎమ్మెల్యే కు ఏ కరవు పెట్టారు. స్పందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గత శీతాకాల అసెంబ్లీ సమావేశాలలో ప్రత్యేకంగా ప్రభుత్వం దృష్టికి అసెంబ్లీ సాక్షిగా తీసుకువెళ్లారు. ప్రభుత్వం స్పందించి, జిల్లా అధికారులకు సంబంధిత నివేదికలను అందించినట్లు తెలుస్తోంది. దీంతో రెండు దశాబ్దాల కాలంగా లబ్ధిదారులు ఎదురుచూస్తున్న కలకు గురువారం పునాదులు పడ్డాయి. ఎమ్మెల్యే గంధ సత్యనారాయణ రావు నివేషణ స్థలాలకు సంబంధించిన విషయాన్ని తేల్చాలని జిల్లా అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే సూచన మేరకు జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, ఆదేశాలతో తహసిల్దార్ వసంతరావు చొరవతో నిరుపేదల నివేషణ స్థలాలకు సర్వేయర్ హద్దులు కేటాయించారు. కాలనీవాసుల సమక్షంలో 5 ఎకరాల స్థలాన్ని 110 మంది లబ్ధిదారులకు హద్దులు అప్పగించారు. ఎమ్మెల్యే ప్రత్యేక ప్రత్యేక చొరవతో తమ నివేషణ స్థలాలు తమకు అందినట్లు ఎస్సి కులస్తులు ఎమ్మెల్యేకు చేతులెత్తి నమస్కరిస్తున్నారు. ఈ ఘనత ఎమ్మెల్యే గండ్రవి సత్యనారాయణ రావుకు దక్కుతుందని ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతిని ధి దొడ్డికిష్టయ్య, నాయకులు పుల్ల సమ్మయ్య, దబ్బేట రవి, మాస్ మల్లయ్య, పుల్ల శైలేందర్, పుల్ల రాయి నరసయ్య, గిన్నారపు రమేష్, కనకం సారయ్య, లద్దు నూరి సాంబయ్య, కనకం రమేష్, కనకం ఐలయ్య, లబ్ధిదారులు పాల్గొనగా తమ నేత ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక చొరవతో లబ్ధిదారులకు నివేషణ స్థలాల హద్దులు కేటాయింపు జరిగిందని కాంగ్రెస్ శ్రేణులు తెలిపారు. ఈ ఘనత ముమ్మాటికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు దక్కుతుందని పేర్కొన్నారు. మాజీ ఎంపీటీసీలు కటుకూరి పద్మ నరేందర్, దెబ్బేట అనిల్, మాజీ సర్పంచ్ చిలుకల రాజ కొమురయ్య, టౌన్ అధ్యక్షుడు గంగాధరి రవీందర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్, నాయకులు దెబ్బేట రవి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# సంస్థ మనుగడకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి,

**రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలి,**
**సింగరేణి జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ,కేటీకే ఓసీ 3 ప్రాజెక్టులో**
**నూతన 12 టన్నుల క్రేన్ ప్రారంభం,**

**గణపురం, జూన్ 11, ప్రభాత వార్త,** సింగరేణి సంస్థ మనుగడకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని సింగరేణి జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సింగరేణి భూపాలపల్లి ప్రాంతంలోని కేటీకే ఓసీ 3 ప్రాజెక్టులో నూతనంగా ఏర్పాటు చేసిన 12 టన్నుల సామర్థ్యంతో కూడిన క్రేన్ను సింగరేణి జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. గనులకార్యకలాపాలను మరింత బలోపేతం చేయడంతో పాటు ఉత్పత్తి, ఉత్పాదకతను పెంపొందించే లక్ష్యంతో ఈ క్రేన్ను వినియోగంలోకి తీసుకువచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ, భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రాజెక్ట్ నిర్దేశిత లక్ష్యాలను విజయవంతంగా చేరుకోవడానికి అవసరమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రాంత ఇంజనీర్ బాధ్యతలలో ఉన్న వి. రాజారావు, ప్రాజెక్ట్ అధికారి బిక్షమయ్య, ప్రాజెక్ట్ నిర్వహణాధికారి రాంబాబు, కార్యకలాపాల నిర్వహణాధికారి సంపత్, ప్రాజెక్ట్ ఇంజనీర్ బి. శ్రీనివాస్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు. అలాగే గుర్తింపు పొందిన కార్మిక సంఘాల ప్రతినిధులు, గని ప్రతినిధులు, ఉద్యోగులు హాజరయ్యారు.






# పలిమెల నూతన ఎస్సైగా సాయి శశాంక్



**పలిమెల, జూన్ 11, ప్రభాత వార్త:** పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా తాటికొండ సాయి శశాంక్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తూ నేరాల నియంత్రణలో భాగస్వాములు కావాలని కోరారు. స్టేషన్ పరిధిలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని ఎస్సై సాయి శశాంక్ పేర్కొన్నారు.

# మండల ఫెర్టిలైజర్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

## అధ్యక్షుడిగా పువ్వటి హరికృష్ణ .

**చిట్యాల, జూన్ 11 ప్రభాతవార్త :** చిట్యాల మండల ఫర్టిలైజర్స్, పెర్టిసైడ్స్ అండ్ సీడ్స్ నూతన కమిటీని ఏకగ్రీవంగా గురువారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పువ్వాటి హరికృష్ణ, గౌరవ అధ్యక్షుడిగా గుమ్మడి సత్యం , ప్రధాన కార్యదర్శి గా సర్వు రాజు , ఉప అధ్యక్షులు గా మారెళ్ల దేవేందర్ రెడ్డి,బుర్ర రవీందర్,జయ్యారపు రవీందర్ కోశాధికారి గా జన్నె వేణు , సలహా కార్యదర్శులుగా తొట్ల ఐలయ్య,సట్ల కొండల్,లావుడ్య రాకేష్,జోగు భాను,మేకల శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని నూతన అధ్యక్షుడు ఉగాది హరికృష్ణ తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గానికి ఫర్టిలైజర్స్, పెర్టిసైడ్స్ యజమానులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# సామాజిక న్యాయం కోసం వెనకబడిన వర్గాలు ఐక్యమవ్వాలి

**ఈనెల 26న భూపాలపల్లిలో భారీ బహిరంగ సభ**
**బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ జిల్లా కన్వీనర్ రాదండి దేవేందర్**



**మొగుళ్లపల్లి,జూన్ 11, ప్రభాత వార్త:** సామాజిక న్యాయం, రాజకీయ భాగస్వామ్యం కోసం రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, వెనకబడిన వర్గాలన్నీ ఐక్యంగా ముందుకు రావాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ జిల్లా కన్వీనర్ రాదండి దేవేందర్ పిలుపునిచ్చారు. ఈనెల 26న భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ మద్దతుతో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు సంబంధించిన గోడ పత్రికలు, కరపత్రాలను గురువారం ఆయన మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాదండి దేవేందర్ మాట్లాడుతూ... దేశంలో, రాష్ట్రంలో వెనకబడిన వర్గాలకు జనాభా ప్రాతిపదికన అవకాశాలు, వాటాలు, రాజ్యాధికారం దక్కాలని డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా వెనకబడిన వర్గాలు అన్ని రంగాల్లో అణచివేతకు గురవుతున్నాయని, తమ హక్కులను సాధించుకోవడానికి బహుజనులంతా ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. "రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో చైతన్యం కల్పించేందుకే భూపాలపల్లిలో ఈ భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నాం. ఈ సభను విజయవంతం చేసి బహుజనుల ఐక్యతను చాటాలి."ఈ కార్యక్రమంలో జేఏసీ ముఖ్య నాయకులు కొత్తూరు రవీందర్, బత్తిని శ్రీహరి, జోగుల సమ్మయ్య, కడపాక రవి, దూపాక శ్రీకృష్ణ, శ్రీనివాస్, అశోక్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

**ఆయిల్ ఫెడ్ చైర్మన్,జంగా.రాఘవ రెడ్డి**

**కాజీపేట్ మండల్ జూన్11(ప్రభాతవార్త)**



ములుగు జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో,గోవిందరావుపేటలోని పీఎస్ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన జిల్లా స్థాయి కిసాన్ మేళా సాంకేతిక సదస్సు రైతుల విశేష స్పందన మధ్య విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి,మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి.అనసూయ(సీతక్క)తో పాటు తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్,జంగా.రాఘవ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన జంగా. రాఘవ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని పనిచేస్తోందని పేర్కొన్నారు. రైతు ఆర్థికంగా బలోపేతం కావాలంటే సాంప్రదాయ పంటలతో పాటు స్థిరమైన ఆదాయాన్ని అందించే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలని,సూచించారు. ఆయిల్ పామ్ సాగు తెలంగాణ రైతులకు వరంగా మారుతోందని ఆయన తెలిపారు.తక్కువ విస్తీర్ణంలో అధిక ఆదాయం పొందే అవకాశాన్ని ఆయిల్ పామ్ కల్పిస్తోందని,ప్రభుత్వం రైతులకు మొక్కల సరఫరా,సాంకేతిక సలహాలు,ప్రోత్సాహకాలు మార్కెటింగ్ సదుపాయాలను అందిస్తోందని,వివరించారు.రైతులు పండించిన పంటకు మార్కెట్‌పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,ఆయిల్ పామ్ పండ్ల కొనుగోలుకు ప్రభుత్వం ఆధ్వర్యంలో పూర్తి వ్యవస్థ పనిచేస్తోందని తెలిపారు.దేశంలో పెరుగుతున్న వంటనూనెల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆయిల్ పామ్ సాగు విస్తరణకు విశేష అవకాశాలు ఉన్నాయని చెప్పారు.వ్యవసాయంలో ఆధునిక సాంకేతికత,శాస్త్రీయ,పద్ధతులు,నూతన విత్త నరకాలు,యాంత్రీకరణను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఇలాంటి కిసాన్ మేళాలు రైతులకు శాస్త్రవేత్తలతో నేరుగా మమేకమయ్యే అవకాశాన్ని కల్పిస్తాయని,కొత్త సాంకేతిక,పరిజ్ఞానాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో కీలక పాత్రపోషిస్తాయని అన్నారు.రైతు సంక్షేమం,వ్యవసాయాభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని,రైతుల ఆదాయం పెంపు కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.రైతులు ప్రభుత్వ పథకాలు,శాస్త్రవేత్తల సూచనలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లాకలెక్టర్,వ్యవసాయ శాఖ అధికారులు,ప్రజాప్రతినిధులు, శాస్త్రవేత్తలు,మహిళా,రైతులు,వివిధ మండలాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాళోజీ కళాక్షేత్రంలో ఘనంగా వరంగల్ వారియర్స్ గ్రీట్ అండ్ మీట్ కార్యక్రమం






**వరంగల్ వారియర్స్ కు ఎమ్మెల్యే నాయిని భరోసా**

**జూన్ 11, ప్రభాత వార్త, హనుమకొండ టౌన్**

:హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో టిజి 20 క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా వరంగల్ వారియర్స్ జట్టు గ్రీట్ అండ్ మీట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, యువ నాయకులు విష్ణు రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల అభివృద్ధితో పాటు క్రీడలకు కూడా పెద్దపీట వేస్తోందని అన్నారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యేగా క్రీడాకారులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చిన ఆయన, టి జి 20 టోర్నమెంట్‌లో వరంగల్ వారియర్స్ జట్టు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి కప్‌ను సాధించాలని ఆకాంక్షించారు. వరంగల్ పేరు రాష్ట్రవ్యాప్తంగా మారుమోగేలా జట్టు రాణించాలని కోరారు. వరంగల్ వారియర్స్ జట్టు టి జీ20 టోర్నమెంట్ విజేతగా నిలిచి కప్‌ను సాధిస్తే తన ఒక నెల ఎమ్మెల్యే జీతాన్ని జట్టుకు ప్రోత్సాహకంగా అందజేస్తానని ప్రకటించారు. స్థానికంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ప్రాక్టీసింగ్ చేసుకునే విధంగా జిల్లా అధికార యంత్రాంగంతో మాట్లాడానని అన్నారు. క్రీడాకారులకు వసతులు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. యువ నాయకులు విష్ణు రెడ్డి మాట్లాడుతూ యువ క్రికెటర్లకు ప్రోత్సాహం అందించేందుకు వరంగల్ వారియర్స్ జట్టు చేస్తున్న కృషిని అభినందించారు. క్రీడా రంగంలో వరంగల్ యువత మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ వారియర్స్ టీం కో ఓనర్స్ ఫణి చిత్తనేని వరుణ్ జూపల్లి ధరస్ ఇందూరు జట్టు కోచ్, జట్టు సభ్యులు, క్రీడాకారులు, అభిమానులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందజేసిన మాధవరెడ్డి

**. చిట్యాల, జూన్ 11 ప్రభాతవార్త :**

యువ క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో మండలంలోని నవాబుపేట గ్రామ వాస్తవ్యులు, కోల్ ఇండియా సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు బిల్లా మాధవరెడ్డి గ్రామంలోని క్రీడాకారులకు గురువారం క్రికెట్ కిట్‌ను అందజేశారు. గ్రామ యువకులు, క్రీడాకారులు మాధవరెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి ఇటువంటి సహకారం ఎంతో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. అనంతరం బిల్లా మాధవరెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడల పట్ల ఆసక్తి కలిగిన యువతకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా క్రీడాకారుల అభివృద్ధికి తన వంతు సహకారం కొనసాగుతుందని తెలిపారు.



ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సారయ్య, నాయకులు సాదరాజు, సర్వ శరత్, వల్లబోజు నరేష్, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## ఇంటర్ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ధర్మసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు జిల్లా ప్రథమ స్థానం



**ధర్మసాగర్, జూన్ 11 (ప్రభాతవార్త):**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాల్లో 90 శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఎంపీసీ విభాగానికి చెందిన హాసిని, లాస్య, మానస, రిషీక్‌లు 470కి 467 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంకులు పొందగా, 50 మంది విద్యార్థులు 400కు పైగా మార్కులు సాధించారు. సీఈసీ విభాగంలో విధాత్ 420, అనిరుధ్ 413 మార్కులు సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ అస్నాల శ్రీనివాస్ అభినందించారు.నాణ్యమైన బోధన, ప్రత్యేక స్టడీ అవర్స్, రెమిడియల్ తరగతుల నిర్వహణ వల్లే ఈ విశిష్ట ఫలితాలు సాధ్యమయ్యాయని ఆయన తెలిపారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, కార్పొరేట్ స్థాయి డిజిటల్ తరగతులు, ఉచిత విద్య, అల్పాహారం, మధ్యాహ్న భోజన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. కడియం ఫౌండేషన్, వంశీరెడ్డి ఫౌండేషన్ సహకారంతో ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, కళాశాలలో ఎంపీసీ కోర్సు తీసుకుని ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్య పూర్తిగా ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు.

## జనగామ డిపో మేనేజర్‌గా ఎం.ఉష బాధ్యతల స్వీకరణ

**జనగామ, జూన్ 11 ప్రభాతవార్త :**



జనగామ ఆర్టీసీ డిపోమేనేజర్‌గా ఎం. ఉష గురువారం బాధ్యతలు స్వీకరించారు. జనగామ డిపోమేనేజర్‌గా విధులు నిర్వహించిన ఎస్.స్వాతి బదిలీపై చెంగిచర్ల డిపోకువెళ్లగా, వారిస్థానంలో బదిలీపై వచ్చిన ఎం.ఉష గురువారం జనగామ డిపోమేనేజర్‌గా పదవీబాధ్యతలు చేపట్టారు. డిపోఅధికారులు, సిబ్బంది ఆమెకు అభినందనలు తెలియజేసి స్వాగతం పలికారు.

## పోలీస్ స్టేషన్ ను సందర్శించిన అడిషనల్ ఎస్పీ



**. చిట్యాల, జూన్ 11 ప్రభాతవార్త:**

పోలీస్ స్టేషన్‌ను జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ నాయక్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ తనిఖీల్లో భాగంగా, స్టేషన్‌లో అమలవుతున్న క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్స్ ( 2.0) సాఫ్ట్‌వేర్ పనితీరుపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ డి. మల్లేష్, ఎస్సై పోచంపల్లి సతీష్ స్టేషన్ పరిధిలో సిసిటిఎన్ఎస్ ద్వారా జరుగుతున్న ఆన్‌లైన్ సేవల పురోగతిని, కేసుల నమోదు విధానాన్ని అడిషనల్ ఎస్పీ కి కంప్యూటర్ స్క్రీన్ ద్వారా ప్రత్యక్షంగా వివరించారు. స్టేషన్‌లో ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న సి సి టి ఎన్ ఎస్ యూఐదర్యాప్తులో ఉన్న కేసుల రికార్డులను అడిషనల్ ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం టెక్ టీం రైటర్లకు, సిబ్బందికి పలు కీలక ఆదేశాలు జారీ చేస్తూ ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న అన్ని యు ఐ కేసుల ఫైళ్లను, నిర్దేశించిన లక్ష్య సమయం లోపు పూర్తి చేసి, ఎలాంటి ఆలస్యం లేకుండా సి సి టి ఎన్ ఎస్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేశారు. సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ రికార్డులను ఎల్లప్పుడూ పారదర్శకంగా, అప్‌డేట్‌గా ఉంచాలని సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో పోలీస్ స్టేషన్ టెక్ టీం రైటర్స్ మమత, నాగమణి, లాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవల్లో ములుగు రాష్ట్రానికి ఆదర్శం కావాలి





## మంత్రి సీతక్క వర్షాకాల అత్యవసర పరిస్థితులకు ముందస్తు సన్నద్ధత.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,జూన్ 11:** వైద్య సేవల పరంగా ములుగు జిల్లాను రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దాలని, వర్షా కాలంలో ఎదురయ్యే అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు వైద్యశాఖ ముందస్తు కార్యా చరణతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అధ్యక్షతన నిర్వ హించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి పనులు, వైద్య సేవల విస్తరణ, వర్షాకాల ఆరోగ్య సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించ డమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రుల్లో పారిశుద్ధ్యం, మందుల లభ్యత, అత్యవసర సేవలు, రోగులకు అవసరమైన సౌకర్యాల కల్పనలో ఎటువంటి లోటుపాట్లు ఉండకూడదన్నారు. ములుగు జిల్లాను ఆరోగ్యం, విద్య తదితర రంగాల్లో రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా నిలపాలని, అన్ని శాఖలు సమన్వయం తో పనిచేయాలని సూచించారు. విద్యారంగంలో జిల్లా ఇప్పటికే విశేష ఫలితాలు సాధించిందని, అదే తరహాలో ఆరోగ్యరంగంలోనూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా సేవలు అందించాలని కోరారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదే శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సిబ్బందితో సమావేశాలు నిర్వహించి సీజనల్ వ్యాధులు, అంటువ్యాధుల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. గర్భిణీలు, డయాలసిస్ రోగులు, ఉబ్బసం, గుండె, మూత్రపిండాల వ్యాధులతో బాధ పడుతున్న వారు, ఇతర ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్న వ్యక్తులను ముందుగానే గుర్తించి ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచాలని ఆదేశించారు. వర్షాలు, వరదల సమయంలో రవాణా సమస్యలు తలెత్తే ప్రాంతాల్లోని రోగుల వివరాలను ముందుగానే సేకరించి అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు నిరంతరాయ వైద్య సేవలు అందించేందుకు అవసరమైన మందులు, పరికరాలు, సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం ప్రారంభానికి సంబంధించిన పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులు, సిబ్బంది కేటాయింపు, నిర్మాణాల పురోగతిపై సమగ్ర నివేదిక సమర్పించాలని సూచించారు. వర్షా కాలంలో సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధుల నివారణ కోసం విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి పాఠశాలలో మెగా శానిటేషన్ డ్రైవ్ చేపట్టాలని సూచించారు. ప్రజాప్రతినిధుల సహకారంతో మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. సమావేశంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్, మున్సిపాలిటీ చైర్పర్సన్ చింత నిప్పుల చంద్రకళ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గోపాలరావు, వైద్యాధి కారులు, మున్సిపల్ కమిషనర్, ఇండియన్ రెడ్‌క్రాస్ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మా శక్తికో మహిళా ఉత్పత్తులకు కొత్త గుర్తింపు

## మంత్రి సీతక్క.బ్రాండింగ్, డిజిటల్ మార్కెటింగ్‌తో మహిళల ఆర్థిక సాధికారతకు బాటలు.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,జూన్ 11:** ములుగు జిల్లా స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులను ఇకపై "మా శక్తి" బ్రాండ్ పేరుతో మార్కెట్లోకి తీసుకు రానున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభి వృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. మహిళా సంఘాల ఉత్పత్తులకు ప్రత్యేక గుర్తింపు కల్పించి జాతీయ, అంతర్జా తీయ మార్కెట్లకు చేర్చడమే లక్ష్యమని పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావుతో కలిసి "మా శక్తి" బ్రాండ్ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళా సంఘాలు తయారు చేస్తున్న పసుపు, కారం, ఇప్పపువ్వు ఉత్పత్తులు, హస్తకళలు, పెయింటింగ్స్, బొమ్మలు, టైలరింగ్ ఉత్పత్తులు తదితర వస్తువులకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా "మా శక్తి" బ్రాండ్‌ను రూపొం దించినట్లు తెలిపారు. బ్రాండింగ్, ప్యాకింగ్, లేబులింగ్ ద్వారా ఉత్పత్తులకు విలువ పెరగడంతో పాటు మార్కెట్లో విశ్వసనీయత, ఆదరణ పెరుగుతుందని చెప్పారు. మహిళలు తయారు చేసే ఉత్పత్తులను జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు తీసుకెళ్లే దిశగా చర్యలు చేపడుతున్నామని



తెలిపారు. డిజిటల్ వేదికల ద్వారా విక్రయాలకు అవకాశాలు కల్పించి మహిళల ఆదాయాన్ని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని వెల్లడించారు. జిల్లాలో మహిళా సంఘాల ఉత్పత్తులకు ఒకే బ్రాండ్, ఒకే గుర్తింపు కల్పించడం ద్వారా ములుగు జిల్లాకు ప్రత్యేక గుర్తింపు లభించడంతో పాటు మహిళల ఉత్పత్తులకు మార్కెట్లో ప్రత్యేక స్థానం ఏర్పడుతుందని మంత్రి పేర్కొన్నారు. మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసి ఆధునిక నైపుణ్య శిక్షణలు అందించనున్నట్లు తెలిపారు. ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, ఇతర ప్రభుత్వ సంస్థలకు అవసరమైన యూనిఫాంల తయారీ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు ప్రత్యేక శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు మహిళలకు ఉపాధి కల్పించే లక్ష్యంతో ఆకులతో తయారుచేసే ప్లేట్లు, గ్లాసుల ఉత్పత్తిని పెద్దఎత్తున ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తూ పర్యావరణహిత ఉత్పత్తుల తయారీలో మహిళా సంఘాలను భాగస్వాములను చేస్తామని పేర్కొన్నారు .మేడారం, లక్నవరం, బొగత జలపాతం, రామప్ప వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో మహిళా సంఘాల ఉత్పత్తుల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పర్యాటక రంగంతో మహిళా ఉత్పత్తులను అనుసంధానం చేయడం ద్వారా అధిక ఆదాయం సమకూరు తుందని అన్నారు. జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ జిల్లాలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో తయారవుతున్న అన్ని ఉత్పత్తులకు ఒకే బ్రాండింగ్, ఒకే లేబులింగ్ విధానం అమలు చేయనున్నట్లు తెలిపారు. "మా శక్తి" బ్రాండ్ ద్వారా ఉత్పత్తులను రాష్ట్ర, దేశీయ మార్కెట్లతో పాటు అంతర్జాతీయ మార్కెట్లలోనూ విక్రయించేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని చెప్పారు. డిజిటల్ మార్కెటింగ్, ప్యాకింగ్, బ్రాండింగ్, మూలధన సదుపాయాలు, మార్కెట్ అనుసంధానం కల్పించడం ద్వారా మహిళా సంఘాలను ఆర్థికంగా మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. మహిళల ఉత్పత్తులను లాభదాయక వ్యాపారాలుగా తీర్చిదిద్ది ములుగు జిల్లాను మహిళా పారిశ్రామికాభివృద్ధికి ఆదర్శ జిల్లాగా నిలబెడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంపత్‌రావు, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ చంద్రశేఖర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మున్సిపాలిటీ చైర్పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, అదనపు డీఆర్‌డీఓ గొట్టె శ్రీనివాస్, డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పద్మ, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## ఘన వ్యర్థాల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి.

తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు నోడల్ అధికారి వి.అరుణ



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, జూన్ 11:** ఘన వ్యర్థాల నిర్వహణను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు నోడల్ అధికారి వి. అరుణ సూచించారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు ఆధ్వర్యంలో, నేషనల్ గ్రీన్ కార్ప్స్ సౌజన్యంతో ములుగు ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో పర్యావరణ పరిరక్షణపై సోషల్ మీడియా క్యాంపెయినింగ్ కార్యక్రమం, "ఏక్ పెడ్ మా కే నామ్" కార్యక్రమాలను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాళ్లు భగవద్గీత, కె. మల్లేశం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అరుణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. గతంలో మాదిరిగా కాకుండా ప్రస్తుతం ఘన వ్యర్థాలను నాలుగు రకాలుగా వర్గీకరించి సేకరించాలని సూచించారు. వ్యర్థాల స్వభావాన్ని బట్టి కొన్నింటిని సేంద్రీయ ఎరువుల తయారీకి, మరికొన్నింటిని రీసైక్లింగ్‌కు, ఇంకొన్నింటిని అధిక ఉష్ణోగ్రత వద్ద నిర్వీర్యం చేయడానికి, మరికొన్నింటిని ప్రత్యేక నిర్వహణకు వేరు చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. వస్తువులను మార్చే ముందు మరమ్మతు చేసుకుని వినియోగించే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ఏక్ పెడ్ మా కే నామ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మొక్కలు నాటారు. సోషల్ మీడియా క్యాంపెయినింగ్ కార్యక్రమంలో విద్యార్థులు రూపొందించిన పర్యావరణ అవగాహన వీడియోలను ప్రద ర్శించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బాలయ్య, ఎకో క్లబ్ కోఆర్డినేటర్ సరిత, అధ్యాపకులు భాస్కర్, సోమన్న, శిరీష, జగదీష్, ఉదయశ్రీ, విజిత, తేజోలత, కవిత, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలకు ఫుడ్ సేఫ్టీ శిక్షణ.

ఆహార భద్రత ప్రమాణాలపై అవగాహన.

శిక్షణ పూర్తిచేసిన వారికి సర్టిఫికెట్లు.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త జూన్ 11:** భారత ఆహార భద్రత మరియు ప్రమాణాల ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ అండ్ సర్టిఫికేషన్ కార్యక్రమం ములుగు జిల్లాలో విజయవంతంగా నిర్వహించారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి సీడీపీఓ కె. శిరీష అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ములుగు, తాడ్వాయి ప్రాజెక్టులకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలకు ఆహార భద్రత, పరిశుభ్రత, పోషకాహార ప్రమాణాలు, ఆహార పదార్థాల నిల్వ, వంపిణీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సురక్షిత ఆహార నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ అందించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు వి. ధర్మేందర్, కార్తిక్, నరేష్, రాజేష్, శ్రీనివాస్ పాల్గొని ఆహార భద్రతకు సంబంధించిన నిబంధనలు, పిల్లలకు అందించే ఆహారం నాణ్యతను మెరుగుపరిచే విధానాలపై సవివరంగా వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే ఆహారం సురక్షితంగా, నాణ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవడానికి ఈ శిక్షణ దోహదపడుతుందని తెలిపారు. శిక్షణలో పాల్గొన్న కార్యకర్తలకు ఆహార భద్రత ప్రమాణాలు, పరిశుభ్రత నిర్వహణ, పోషకాహార నాణ్యత పరిరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం శిక్షణ పూర్తిచేసిన అంగన్‌వాడీ టీచర్లకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ ఎస్. మమత, సూపర్వైజర్లు టీ. అనంతలక్ష్మి, జి. రమాదేవి, ఎస్. సరస్వతి, ఎం.డి. కమర్నిసా బేగం, అంగన్‌వాడీ టీచర్లు, వర్కర్లు పాల్గొన్నారు.

# సేంద్రియ సాగుతోనే రైతుకు మేలు

## మెగా రైతు మేళా

### ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహం మంత్రి సీతక్క



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** రైతులు సంప్రదాయ సాగుతో పాటు ఆధునిక పద్ధతులు అవలంబించి ఉత్పాదకత పెంచుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పిలుపు నిచ్చారు. గురువారం మండలంలోని సోమలగడ్డ క్రాస్ వద్ద పీఎస్ఆర్ గార్డెన్‌లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి మెగా రైతు మేళాలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రసాయన ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు మళ్లాలని సూచించారు. పంటల మార్పిడి ద్వారా భూసారం కాపాడుకుంటూ అధిక దిగుబడులు సాధించవచ్చని చెప్పారు. అధిక రసాయనాల వాడకం అనర్థాలకు దారితీస్తుందని, సేంద్రియ పద్ధతులతో ఆరోగ్యకర జీవనం సాధ్యమని తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న మంత్రి, రూ.21 వేల కోట్లతో దేశంలోనే అతిపెద్ద రుణమాఫీ చేశామని గుర్తుచేశారు. రైతు భరోసాతో పాటు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తున్నామని, పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. ములుగు జిల్లాలో ఆయిల్ పామ్ సాగు వేల ఎకరాలకు విస్తరించిందని, తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం ఇచ్చే ఈ పంటను రైతులు స్వీకరించాలని కోరారు. పోడు, బీడు భూముల్లో కూడా ప్రత్యామ్నాయ వాణిజ్య పంటలు వేసుకోవచ్చని సూచించారు. పట్టాలు లేని రైతులకు కూడా పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటలు సాగు చేయాలని, సాంకేతికతతో ఖర్చులు తగ్గించుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ శాస్త్రీయ సాగుపై అవగాహనకు మెగా రైతు మేళాలు దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు పంటల మార్పిడి, నూతన వంగడాలు, ఆధునిక యంత్రాల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం మంత్రి సీతక్క ఉత్తమ రైతులను సన్మానించారు. వ్యవసాయ స్టాల్స్‌ను పరిశీలించి, నూతన వరి నాటు యంత్రాన్ని స్వయంగా నడిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్, ఉద్యానవన అధికారి సంజీవరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, పిఏసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, సోమయ్య, జంపాల ప్రభాకర్, జంపాల చంద్రశేఖర్, మిర్యాల యాదగిరి రెడ్డి, పులిగుజ్జు వెంకన్న, స్థానిక సర్పంచులు, ఉప సర్పంచ్ లు రైతులు పాల్గొన్నారు.

## లక్నవరంలో మహిళా భవనాలకు శంకుస్థాపన

### మంత్రి సీతక్క చేతుల మీదుగా భూమి పూజ, ఆరు సంఘాలకు శాశ్వత కేంద్రాలు



**గోవిందరావుపేట, ప్రభాతవార్త** మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, అది మాటలకే పరిమితం కాదని నిరూపిస్తూ మంత్రి దనసరి అనసూయ సీతక్క గురువారం లక్నవరంలో కీలక అడుగు వేశారు. ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులతో మండలంలోని ఆరు గ్రామ సంఘాలకు సమాఖ్య భవనాల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులకు శ్రీకారం చుట్టారు. సుమాంజలి, కిరణాంజలి, ప్రేమాంజలి, కమలాంజలి, పుష్పాంజలి, గీతాంజలి సంఘాలకు ఇక సొంత భవనాలు రానున్నాయి. ఇక అద్దె గదుల్లో సమావేశాలు ఉండవు ఇన్నాళ్లు చెట్టుకిందో, అద్దె గదుల్లోనో సమావేశాలు జరుపుకున్న మహిళా సంఘాలకు ఇది ఊరట. ఈ భవనాలు పూర్తయితే శిక్షణా కార్యక్రమాలు, పొదుపు రుణాల లెక్కలు, జీవనోపాధి కార్య కలాపాలన్నీ ఒకే గొడుగు కిందకు వస్తాయి. సభలో మంత్రి సీతక్క నేరుగా తేల్చిచెప్పారు: "మహిళా సంఘాలే గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. స్వయం ఉపాధిని అందిపుచ్చుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలి. ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది."ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, గోవిందరావుపేట సర్పంచ్, మహిళా సంఘాల సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. మహిళల అభివృద్ధిపై ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని స్థానిక నేతలు వ్యాఖ్యానించారు.

## తహసిల్దార్ కార్యాలయంలో నిషేధాజ్ఞలు

### పరిధిదాటితే కేసులు నమోదు చేస్తాం

### హెచ్చరించిన తహసిల్దార్

### గిరిబాబు



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::** తాహసిల్దార్ కార్యాలయంతో పాటు పరిసరాలలో కొందరు వ్యక్తులు గొడవలు చేస్తూ అధికారులపై ఒత్తిడి చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ఇకముందు అటువంటి చర్యలకు పాల్పడితే సహించేది లేదని పలు కఠినమైన సెక్షన్లతో కేసులు పెట్టి కటకటాల పాలు చేస్తామని తహసిల్దార్ గిరిబాబు హెచ్చరించారు. గురువారం తహసిల్దార్ ఒక ప్రకటన విడుదల చేస్తూ కార్యాలయంలోనికి గుంపులుగా వచ్చి అధికారుల విధులకు ఆటంకం కలిగించడం వల్ల దరఖాస్తుదారులు పని పరిష్కారంలో ఆలస్యం అవుతున్నదని అన్నారు. అలాగే దరఖాస్తు దారునితో పాటు కొంతమంది వచ్చి పని కోసం ఒత్తిడి చేస్తూ బెదిరింపులకు పాల్పడటం గమనించామని పేర్కొన్నారు. ఇక నుండి అలాంటి చర్యలకు పాల్పడిన వారికి మండల మెజిస్ట్రేట్ /తాహసిల్దార్ అధికారాల సెక్షన్ల ప్రకారం చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ తెలిపారు. ప్రజలు, రాజకీయ నాయకులు, దరఖాస్తుదారులు గమనించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా తమ సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## బాధిత కుటుంబానికి మున్నూరు కాపు సంఘం చేయూత

### ..12,000 ఆర్థిక సాయం అందజేత

గోవిందరావుపేట ప్రభాతవార్త



పసర గ్రామానికి చెందిన, తిత్తుల నర్సయ్య మరణానంతరం వారి కుటుంబాన్ని మున్నూరుకాపు సంఘం సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబానికి ..12,000 ఆర్థిక సాయం అందజేశారు. గ్రామంలో కష్టకాలంలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం తమ బాధ్యత అని మున్నూరుకాపు సంఘం సభ్యులు తెలిపారు. తిత్తుల నర్సయ్య, ఆకస్మిక మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన సభ్యులు, వారి కుటుంబానికి తక్షణ సహాయంగా ఈ మొత్తాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు గ్రామ అధ్యక్షులు చామర్తి సాంబశివరావు, జీవాంజీ కృష్ణమూర్తి, బైరి అభిలాష్ పటేల్, అనిశెట్టి రామకృష్ణ, పిట్టల శ్యాంప్రసాద్, ఉప్పు మహేంద్ర పటేల్, బండార అశోక్ పాల్గొన్నారు.

ఏటూర్‌నాగారం వార్త

## రైతు సమస్యలను పరిష్కరించాలి

### తుమ్మల వెంకటరెడ్డి రైతు సంఘం జిల్లా కార్యదర్శి



**గోవిందరావుపేట ప్రభాత వార్త** గురువారం గోవిందరావుపేట మండల కేంద్రంలోని రైతు మేళ కు వచ్చిన దాసరి సీతక్క రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు కి తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తుమ్మల వెంకటరెడ్డి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధరణి రద్దుచేసి భూభారతి తెచ్చి కాస్తు కబ్జాలో ఉన్న రైతులందరికీ పట్టాలిస్తామని ప్రకటించినారు కానీ నేటికీ ఏ ఒక్క రైతుకు కూడా పట్ట రాలేదు ఏజెన్సీ ఏరియాలో రైతులకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు గతంలో లాగా రెవెన్యూ రికార్డులో కాస్తు కబ్జాకాలం వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు అంతేకాకుండా మండలంలో లక్నవరం చెరువులకు గోదావరి నీరు అందించాలని లక్నవరం కాలువలకు చివరి ఆయకట్టు వరకు లైనింగ్ పూర్తి చేయాలని అంతే కాకుండా ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్లో ప్రభుత్వం సన్నధాన్యం ఎనిమిది రకాలు మాత్రమే పెట్టమని సూచనలు చేస్తున్నది కానీ శాస్త్రవేత్తలు అనేక సన్న రకాలను నూతన వంగడాలను అధిక దిగుబడినిచ్చే రకాలను రూపొందించారు అలాంటి రకాలు కాకుండా ప్రభుత్వం ఎనిమిది రకాల విత్తనాలను రైతుల మీద బలవంతంగా రుద్దడం రైతులకు తీవ్ర నష్టం చేస్తుందని పేర్కొన్నారు గతంలో లాగా 33 రకాలను బోనస్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు పైన పేర్కొన్న రైతు సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు గుండు రామస్వామి, కాపకోటేశ్వరరావు, ఎల్లన్న, తదితరులు పాల్గొన్నారు

## జనహృదయనేతకు ఘన నివాళులు

### కుసుమ జగదీష్ సేవలు చిరస్మరణీయం

### బిఆర్ఎస్ నాయకులు మల్లారెడ్డి సునీల్ కుమార్

**ప్రభాతవార్త ఎటు నాగారం జూన్ 11:** ప్రజాసేవలో చెరగని ముద్ర వేసిన జనహృదయనేత కీ శే కుసుమ జగదీష్ సేవలు చిరస్మరణీయమని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ అన్నారు. కుసుమ జగదీష్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని కుసుమ జగదీష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి ,సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రజల మనిషిగా ,నిరంతరం ప్రజాసేవలో ములుగు జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించి ఆయన చేసిన సేవలు, నాయకత్వం, నిబద్ధత స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన ఈరోజు మన మధ్య భౌతికంగా లేకపోయినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉండిపోతారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు సప్పిడి రామ్ నరసయ్య, సర్దార్ పాషా, మాజీ ఎంపీపీ తురం పద్మ, కావిరి చిన్నికృష్ణ, లోట పేటల రాజేష్, కొండాయి చిన్ని, కుమ్మరి చంద్రబాబు, కాళ్ల రామకృష్ణ, తాళ్ల పెల్లి మోహన్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఏళ్ల కష్టం క్షణాల్లో బూడిద

**గుడూరులో 100 చెట్లకు పైగా దగ్ధం..కొయ్యకాల మంటల్లో కాలిపోయిన తాటి, ఈత, మామిడి వనం గౌడ సంఘం ఆవేదన..**

**కమలాపూర్: ప్రభాతవార్త.**



కమలాపూర్: కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తుల నిర్లక్ష్యయ చర్య వల్ల తాటి ఈత వనం, మామిడి తోట అగ్నికి ఆహుతయ్యాయి. పొలాల్లోని వరి కొయ్యకాలను తగలబెట్టడం వల్ల రేగిన మంటలు ప్రక్కనే ఉన్న తాటి వనానికి వ్యాపించి భారీ నష్టం మిగిల్చాయి. గ్రామ శివార్లలో ఉన్న తాటి ఈత వనంలో సుమారు 40 వరకు తాటి, ఈత, చెట్లు కాలి బూడిదయ్యాయి. అందులో కల్లు పారుతున్న చెట్లు కూడా ఉన్నాయని గౌడ సంఘం నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. అదే ప్రాంతంలో గౌడ సంఘానికి సంబంధించిన మామిడి తోటలో దాదాపు 60 చెట్లు మంటల్లో దగ్ధమయ్యాయి. ఏళ్లుగా పరిరక్షించుకుంటున్న ఈ వనం, తోట క్షణాల్లో నాశనం కావడంతో గ్రామ గౌడ కులస్తులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు.ఘటన గుర్తించిన వెంటనే గౌడ సంఘం సభ్యులు పైప్ లైన్ల ద్వారా నీటిని తెచ్చి మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. కానీ అప్పటికే నష్టం జరిగిపోయింది. ఈ ఘటనపై గూడూరు గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు కొండపాక రవి మాట్లాడుతూ, పంట వ్యర్థాలను నిర్లక్ష్యంగా తగలబెట్టడం వల్ల ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దోషులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, ఇకపై ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. నష్టపోయిన తాటి వనం, మామిడి తోటకు ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు కొండపాక బాలరాజు, నర్మేట మోహన్, పిల్లల రాజు, భయగాని సుమంత్, తాళ్లపల్లి ప్రశాంత్, బండి రాంబాబు, జక్కు నారాయణ, తదితరులు పాల్గొని మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు

# హుజురాబాద్ బీఆర్ఎస్ శ్రేణులకు సభ్యత్వ నమోదుపై నేడు అవగాహన కార్యక్రమం

**..కమలాపూర్: ప్రభాతవార్త.**



పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే లక్ష్యంతో హుజురాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేతృత్వంలో సభ్యత్వ నమోదు, సర్ ఓటర్ నమోదు ప్రక్రియపై అవగాహన సదస్సు రేపు జమ్మికుంట ఎంపీఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారు. ఆయనతో పాటు మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బోయినపల్లి వినోద్ కుమార్ కూడా హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్నారు. సదస్సు మొత్తాన్ని హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ పాడి కౌశిక్ రెడ్డి స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. కమలాపూర్ మండలం నుంచి సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సింగిల్ విండో చైర్మన్లు, గ్రామస్థాయి కీలక నాయకులు, యువ నాయకులు, పార్టీ కార్యకర్తలు ఈ సదస్సులో పాల్గొననున్నారు. సభ్యత్వ నమోదు, ఓటర్ నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా, ప్రతి ఒక్కరు తమ నియోజకవర్గ పరిధిలోనే నమోదు చేసుకునేలా వారికి స్పష్టమైన మార్గదర్శనం ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు పార్టీ భవిష్యత్ ప్రణాళికలను వివరిస్తూ, సభ్యత్వ నమోదును విజయవంతం చేయాల్సిన ఆవశ్యకతను కార్యకర్తలకు వివరించనున్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, పెద్ద ఎత్తున హాజరు కావాలని నిర్వాహకులు తక్కలపల్లి సత్యనారాయణ రావు కోరారు. సదస్సు నేడు ఉదయం 9 గంటలకు ప్రారంభం కానుంది. సన్నాహక సమావేశంలో తక్కళ్లపల్లి సత్యనారాయణ రావు, లాండిగే లక్ష్మణ్ రావు, ఇమ్మడి చెట్టి శ్రీనివాస్, దొంగల శ్రీనివాస్, కల్వల సాంబయ్య, జెట్టి సురేష్, సర్పంచ్ రాజేష్ తదితరులు పాల్గొని ఏర్పాట్లపై చర్చించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించండి

**ప్రైవేటు ఫీజుల భారం నుంచి విముక్తి పొందండి సర్కారు పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి వసతులు నీరుకుళ్ళ సర్పంచ్ తడక నిరజ శ్రీనివాస్ గౌడ్ ..**

**ఆత్మకూరు, జూన్ 12 (ప్రభాతవార్త):**

నేటి నుంచి పాఠశాలలు పునఃప్రారంభమైన నేపథ్యంలో గ్రామంలోని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని నీరుకుళ్ళ గ్రామ సర్పంచ్ తడక నిరజ శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ప్రైవేటు పాఠశాలల ఫీజుల భారం నుంచి బయటపడి ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధన, డిజిటల్ తరగతులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అర్హత కలిగిన ఉపాధ్యాయుల ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యాబోధన జరుగుతోందని పేర్కొన్నారు.




గ్రామంలోని ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే ప్రభుత్వ పాఠశాలల్లో చేరడం ఉత్తమ నిర్ణయమని సర్పంచ్ తడక నిరజ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గ్రామ ప్రజలందరూ ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి విద్యాభివృద్ధికి సహకరించాలని కోరారు.

# మాదన్నపేటలో బెల్ట్ షాపులపై మహిళల ఉద్యమం

**నిషేధం కోసం తీర్మానం చేయాలని సర్పంచ్ కి వినతి...**

**కమలాపూర్: ప్రభాతవార్త.కమలాపూర్:**

మండలంలోని మాదన్నపేట గ్రామంలో అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపులను పూర్తిగా మూసివేయాలని గ్రామ మహిళా సంఘాల సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. మద్యం వల్ల కుటుంబాల్లో చెలరేగుతున్న అశాంతి, ఆర్థిక కష్టాలను దృష్టిలో పెట్టుకుని గ్రామాన్ని మత్తు రహితంగా మార్చాలనే సంకల్పంతో వారు ముందుకు వచ్చారు. గ్రామ సర్పంచ్ కత్తి రమేష్‌ను కలిసిన మహిళా సంఘాల సభ్యులు, బెల్ట్ షాపుల వల్ల యువత, కుటుంబాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల భవిష్యత్తు, మహిళల భద్రత దృష్ట్యా గ్రామంలో ఎలాంటి అక్రమ మద్యం విక్రయాలకు తావు లేకుండా చూడాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. మహిళల ఆందోళనను గుర్తించిన సర్పంచ్ కత్తి రమేష్, గ్రామ పాలకవర్గంతో చర్చించి వెంటనే తీర్మానం చేస్తామని గ్రామ పరిధిలో ఎక్కడా బెల్ట్ షాపులు కొనసాగనివ్వబోమని, నిషేధాన్ని కఠినంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. గ్రామ ప్రజల ఆరోగ్యం, భవిష్యత్తు కోసం ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివోలు రజిత, వసంతతో పాటు వివిధ స్వయం సహాయక సంఘాల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావం తెలిపారు. గ్రామాన్ని మత్తు రహితంగా మార్చేందుకు పాలకవర్గానికి పూర్తి సహకారం అందిస్తామని మహిళలు పేర్కొన్నారు






# ముప్పారం బడిలో బాల సభ



**భధర్మసాగర్, జూన్ 11 (ప్రభాతవార్త):**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం ప్రభుత్వ పాఠశాలలో గురువారం గ్రామపం చాయతీ ఆధ్వర్యంలో బాలల సభ నిర్వహించారు. సర్పంచ్ గుంటుపల్లి రేణుక మాట్లాడుతూ బాలలకు చదువు,సురక్షిత జీవన ం,ఆటల హక్కులు ఉన్నాయని తెలిపారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని సూచించారు.సభలో విద్యార్థులు తమ భవిష్యత్ లక్ష్యాలను పంచుకున్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ తాళ్లపల్లి కుమారస్వామి గౌడ్,గ్రామ కార్యదర్శి ఆకారపు సురేష్,ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయులు యామిని తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులు

**ధర్మసాగర్,జూన్1 (ప్రభాతవార్త):**

ధర్మసాగర్ మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఇస్లావత్ బావుసింగ్‌ను ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్‌బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బొడ్డు దయాకర్ మాదిగ మాట్లాడుతూ తహసీల్దార్ రైతులు, పేదలు, సామాన్య ప్రజలకు మెరుగైన సేవలు అందించి ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గంగారపు శ్రీనివాస్ మాదిగ, బొడ్డు శాంతి సాగర్ మాదిగ,మంద వర్ధన్ మాదిగ,పొడిషెట్టి ప్రతాప్ మాదిగ,సింగారపు పవన్ మాదిగ కొట్టే శివ మాదిగ,బొల్లెపాక నగేష్ మాదిగ,బొడ్డు క్రాంతి రణదేవ్ మాదిగ,బొడ్డు రాజు మాదిగ,చింత తిలక్ మాదిగ,పోలుమారి సూరిబాబు మాదిగ, డి.కార్తీక్ మాదిగ,దార కింగ్ మాదిగ తదితర ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

# కమలాపూర్ మునిందర్‌కు ఆర్యవైశ్య మహాసభలో కీలక పదవి

**కమలాపూర్: ప్రభాతవార్త.**

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మీడియా విభాగం వైస్ చైర్మన్‌గా కమలాపూర్‌కు చెందిన కొనిశెట్టి మునిందర్ నియమి తులయ్యారు. 202628 కాలానికి ఈ నియామకాన్ని రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ చేశారు. హన్మకొండ జిల్లా మహాసభ పునర్ వ్యవస్థీకరణ, ఎన్నికల నిర్వహణ, మండల కమిటీల ఏర్పాటులో మునిందర్ కీలకంగా వ్యవప ారించడంతో జిల్లా మహాసభ ఆయన పేరును రాష్ట్ర స్థాయికి సిఫార్సు చేసింది.బాధ్యత అప్పగించి నందుకు రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి మునిందర్



కృతజ్ఞతలు తెలిపారు. మహాసభ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

# ఆరెపల్లిలో మహిళా భవన నిర్మాణానికి భూమిపూజ.

గీసుగొండ  జూన్ 11 ప్రభాతవార్త.



గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారత, సామాజిక వికాసమే లక్ష      ్యంగా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని ఆరెపల్లి సర్పంచ్ తుమ్మనపల్లి స్వప్న శ్రీనివాస్ అన్నారు. గీసుగొండ మండలంలోని ఆరెపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన మహిళా సంఘాల భవన నిర్మాణ పనులకు సోమవారం మండల పంచాయతీ అధికారి  శ్రీనివాస్‌తో కలిసి ఆమె భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. గ్రామాల్లో మహిళా సంఘాల బలోపేతానికి, వారు ఒకచోట చేరి చర్చించుకునేందుకు వీలుగా ఈ భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మంజూరు చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నూతన భవనం కేవలం మహిళా సంఘాల రెగ్యులర్ సమావేశాలకే కాకుండా, వారికి అవసరమైన వివిధ రకాల స్వయం ఉపాధి శిక్షణా కార్యక్రమాలకు, ఇతర సామాజిక కార్యక్రమాలకు ప్రధాన వేదికగా నిలవనుందని అన్నారు.

గ్రామాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమైనదని కొనియాడుతూ ఈ భవన నిర్మాణ పనులను ఎలాంటి ఆలస్యం లేకుండా, పూర్తి నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని  కోరారు. ఈ  కార్యక్రమంలో మండల పరిషత్ అసిస్టెంట్ ఇంజనీర్ అనిల్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వప్న, ఉపసర్పంచ్ తిప్పరపు శ్రీనివాస్‌ల, మాజీ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్, గ్రామ స్థాయి ఉద్యోగులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు  సంఖ్యలో పాల్గొన్నారు.

# 40 ఏళ్ల తర్వాత కలిసిన స్నేహబంధం

**ఘనంగా 1986,87 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

వర్ధన్నపేట/జూన్ 11 ప్రభాత వార్త

సుదీర్ఘ కాలం తర్వాత పాత మిత్రులందరూ ఒకే వేదికపైకి చేరారు. మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. మండలంలోని ఇల్లంద ప్రభుత్వ పాఠశాలలో 1986-1987 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు, గురువారం తమ పాఠశాల ప్రాంగణంలో ఆత్మీయ సమ్మేళనాన్ని అత్యంత ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాల విద్య పూర్తి చేసుకుని 40 వసంతాలు పూర్తయిన సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమం ఎంతో భావోద్వేగభరితంగా సాగింది. తమను తీర్చిదిద్దిన గురువుల పట్ల పూర్వ విద్యార్థులు కృతజ్ఞతను చాటుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన నాటి గురువులను వేదికపైకి ఆహ్వానించి, ఉపాధ్యాయులను ఘనంగా సత్కరిస్తూ, పూలమాలలు, శాలువాలు  జ్ఞాపికలను అందజేశారు. జీవితంలో తాము ఉన్నత స్థానాల్లో ఉండటానికి వారే కారణమని విద్యార్థులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

కళ్లెదుట కదిలిన చిన్ననాటి స్మృతులు

ఎంతో కాలం తర్వాత మిత్రులను చూసిన విద్యార్థులు ఆలింగనం చేసుకుని ఆనందంతో భావోద్వేగానికి లోనయ్యారు. తాము చదువుకున్న తరగతి గదులు, ఆడుకున్న ఆట స్థలాలు, పాఠశాల ప్రాంగణాన్ని కలియతిరుగుతూ అప్పటి అల్లరిని, మధుర క్షణాలను పంచుకున్నారు. ఈ పాఠశాల కేవలం చదువు నేర్పిన చోటు మాత్రమే కాదు.. మా జీవితాలకు బలమైన పునాది వేసిన దేవాలయం అని పూర్వ విద్యార్థులు కొనియాడారు. అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేస్తూ, ఒకరి క్షేమ సమాచారాలను మరొకరు అడిగి తెలుసుకొని, ప్రతి సంవత్సరం ఇలాగే ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించుకోవాలని, పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించడంతో పాటు కష్టాల్లో ఉన్న తోటి మిత్రులకు అండగా ఉండాలని ఈ వేదిక సాక్షి        గా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విశ్రాంత , ప్రస్తుత ఉపాధ్యాయులతో పాటు, దేశ విదేశాల్లో స్థిరపడిన 198687 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సైతం పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సంక్షేమ పోరాటానికి కొత్త బాధ్యత

**జెఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శిగా తొగరు పవన్ కుమార్ నియామకం.**

గీసుగొండ, జూన్ 11 ప్రభాతవార్త

.రాష్ట్రవ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం (జెఎస్ఎస్) నూతన రాష్ట్ర కార్యదర్శి తొగరు పవన్ కుమార్ పేర్కొన్నారు. జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం (రిజిస్ట్రేషన్ నం. 914/2015)



వ్యవస్థాపక అధ్యక్షుడు సీహెచ్. శ్రీనివాస్, జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షుడు తక్కెళ్లపల్లి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కానుగంటి రాజు గురువారం హైదరాబాద్‌లో దేశాయిపల్లి గ్రామానికి చెందిన తొగరు పవన్ కుమార్‌ను సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా తొగరు పవన్ కుమార్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించిన జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలు, సంఘం బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను సంఘం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వ స్థాయిలో కూడా పోరాడతామని ఆయన స్పష్టం చేశారు. తొగరు పవన్ కుమార్ నియామకంపై పలువురు జర్నలిస్టులు, సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# వాహనం అదుపు తప్పి వ్యక్తి మృతి

వర్ధన్నపేట/జూన్ 11 ప్రభాత వార్త

బైకు అదుపు తప్పి వ్యక్తి మృతి చెందిన సంఘటన వరంగల్ వర్ధన్నపేట



మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం  మండలంలోని దివిటిపల్లి గ్రామానికి చెందిన బుంగ వెంకటనర్సు (46 ) ఎమ్మార్వో ఆఫీస్ లో చైన్ మెన్ గ విధులు నిర్వహిస్తు న్నాడు. గురువారం ఉదయం డ్యూటీ కి వెళ్లి మధ్యాహం భోజనం తేవడానికి అని ద్విచక్ర వాహనంపై ఎమ్మార్వో ఆఫీస్  నుంచి వర్ధన్నపేట సెంటర్  వద్దకి రాగ వాహనం అదుపు తప్పి డివైడర్ ఢీ  కొట్టడంతో తలకు ముఖానికి బలమైన గాయాలు కాగా స్థానికులు వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా అప్పటికే మరణించాడు అని వైద్యులు చెప్పారు. మృతుడి భార్య  రజీత  పిర్యాదు మేరకు వర్ధన్నపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రభాకర్ రెడ్డి కి పలువురి పరామర్శ

నెల్లికుదురు జూన్ 11ప్రభాత వార్త :

బిఆర్ఎస్ జిల్లా నాయకులు మండల కేంద్రానికి చెందిన గొట్టిముక్కుల ప్రభాకర్ రెడ్డి మాతృమూర్తి అండమ్మ గురువారం మృతి చెందారు విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఆయన సతీమణి డా " సీతమహాలక్షి    ్మ , మాజీ ఎంపీ మాలోత్ కవిత వేరు వేరు గా మృత దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు ప్రభాకర్ రెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు ఈ సందర్భంగా వారి వెంట నాయకులు బీరవెల్లి యాదగిరి రెడ్డి, పులిరామచంద్రు, ఆదిరెడ్డి, ఆకుల జగ్గయ్య, విజయ్ యాదవ్, సుధాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు






# సేంద్రియ సాగుతోనే రైతుకు మేలు

# మెగా రైతు మేళా

**ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహం మంత్రి సీతక్క**

గోవిందరావుపేట ప్రభాతవా

రైతులు సంప్రదాయ సాగుతో పాటు ఆధునిక పద్ధతులు అవలంబించి ఉత్పాదకత పెంచుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని సోమలగడ్డ క్రాస్ వద్ద పీఎస్ఆర్ గార్డెన్‌లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి మెగా రైతు మేళాలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రసాయన ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు మళ్లాలని సూచించారు. పంటల మార్పిడి ద్వారా భూసారం కాపాడుకుంటూ అధిక దిగుబడులు సాధించవచ్చని చెప్పారు. అధిక రసాయనాల వాడకం అనర్థాలకు దారితీస్తుందని, సేంద్రియ పద్ధతులతో ఆరోగ్యకర జీవనం సాధ్యమని తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష      ్యమని పేర్కొన్న మంత్రి, రూ.21 వేల కోట్లతో దేశంలోనే అతిపెద్ద రుణమాఫీ చేశామని గుర్తుచేశారు. రైతు భరోసాతో పాటు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తున్నామని, పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. ములుగు జిల్లాలో ఆయిల్ పామ్ సాగు వేల ఎకరాలకు విస్తరించిందని, తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం ఇచ్చే ఈ పంటను రైతులు స్వీకరించాలని కోరారు. పోడు, బీడు భూముల్లో కూడా ప్రత్యామ్నాయ వాణిజ్య పంటలు వేసుకోవచ్చని సూచించారు. పట్టాలు లేని రైతులకు కూడా పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటలు సాగు చేయాలని, సాంకేతికతతో ఖర్చులు తగ్గించుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ శాస్త్రీయ సాగుపై అవగాహనకు మెగా రైతు మేళాలు దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు పంటల మార్పిడి, నూతన వంగడాలు, ఆధునిక యంత్రాల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం మంత్రి సీతక్క ఉత్తమ రైతులను సన్మానించారు. వ్యవసాయ స్టాల్స్‌ను పరిశీలించి, నూతన వరి నాటు యంత్రాన్ని స్వయంగా నడిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్, ఉద్యానవన అధికారి సంజీవరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, సోమయ్య, జంపాల ప్రభాకర్, జంపాల చంద్రశేఖర్, మిర్యాల తదితరులు ఉన్నారు

# ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షునిగా చుక్క వేణు ఎంపిక

నరసింహుల పేట జూన్ 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలో గురువారం ఉపసర్పంచ్ ఫోరం మండల నూతన కమిటీని ఉప సర్పంచ్ల ఫోరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాల మేరకు ఫోరం జిల్లా అధ్యక్షులు కొయ్యల అనిల్ అధ్యక్షతన మండల కమిటీని ఎంపిక చేశారు ఉప సర్పంచ్ ఫోరం  మండల కమిటీ అధ్యక్షులుగా చుక్క వేణు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వేణు మాట్లాడుతూ తన ఎంపికకు కృషిచేసినజిల్లా నాయకులకు అభినందనలు తెలియజేస్తూ మండలంలోని ఉప సర్పంచ్ల సమస్యలను పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్ జిల్లా ఉపాధ్యక్షులు కాస యాకయ్య వివిధ గ్రామాల ఉపసర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల కట్టడికి చర్యలు

**- పక్కాగా డ్రై డే.. ఫ్రై డే..**

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



వర్షాకాలం నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా తెలిపారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీకాన్ఫరెన్స్ హాల్లో సీజనల్ వ్యాధుల నియంత్రణపై జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సంబంధిత అధికారులతో జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో జిల్లాలో డెంగ్యూ, మలేరియా, చికన్ గున్యా వంటి సీజనల్ వ్యాధుల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. వ్యాధుల కేసులు పెరిగే అవకాశాలు ఉన్నందున ముందస్తు నివారణ చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. జ్వరాల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి గ్రామంలో ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించి, అనుమానిత కేసులను గుర్తించి వెంటనే వైద్య సేవలు అందించాలని తెలిపారు. మండల, జిల్లా స్థాయిలో ప్రత్యేక స్పందన బృందాలను ఏర్పాటు చేసి, నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. డెంగ్యూ నివారణలో భాగంగా దోమల పెరుగుదలను అరికట్టేందుకు ఫాగింగ్, ఆయిల్ బాల్స్ వినియోగం, పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి వార్డులో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి, పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షించాలని తెలిపారు. తాగునీటి సరఫరాలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, బ్లీచింగ్ పౌడర్ నాణ్యతను నిరంతరం పరిశీలించాలని సూచించారు. నీటిట్యాంకులను క్రమంతప్పకుండా శుభ్రంచేసి, ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందేలా చూడాలని ఆదేశించారు. పారిశుధ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, సురక్షిత తాగునీటి వినియోగంపై ప్రతీఒక్కరూ శ్రద్ధ వహించాలని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి మల్లికార్జున రావు, ఎంసీహెచ్ సూపరింటెండెంట్ రాజలింగం, డిఆర్డీఓ భాస్కర్, విద్యాశాఖ ఇన్‌చార్జి ఏడీ శ్రీనివాస్, ఇంచార్జి డీపీవో వెంకట్‌రెడ్డి, ఎస్సీ సంక్షేమశాఖ అధికారి విక్రమ్, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రతీఒక్కరూ భాగస్వాములు కావాలి

జనగామ టౌన్, జూన్ 11 ప్రభాతవార్త :



పర్యావరణాన్ని పరిరక్షించడానికి, పచ్చదనాన్ని పెంపొందించడానికి వనమహోత్సవం కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. గురువారం జిల్లాసమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీకాన్ఫరెన్స్ హాల్లో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వివిధశాఖలకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేసే అంశంపై జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, మున్సిపల్‌శాఖ, వివిధ సంక్షేమశాఖలు వ్యవసాయ, విద్యా, తదితరశాఖల ఆధ్వర్యంలో మొత్తం 25,92,100 మొక్కలను నాటేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. మొక్కలను నాటేందుకు తొందరగా గుంతలు తీసిపెట్టాలని, అలాగే జియో ట్యాగింగ్ ప్రక్రియను కూడా పూర్తిచేసి, వారంలోగా జిల్లాకు కేటాయించిన లక్ష్యం ప్రకారంగా మొక్కలను నాటాలన్నారు. పర్యావరణ పరిరక్షణ, భూగర్భజలాల సంరక్షణ, వాతావరణ సమతుల్యత కోసం మొక్కల పెంపకం అత్యంత అవసరమని తెలిపారు. ప్రతిశాఖ తమకు కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటడంతోపాటు వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గ్రామపంచాయతీలు, రహదారుల వెంట, ఖాళీస్థలాల్లో విస్తృతంగా మొక్కలు నాటేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. వనమహోత్సవాన్ని ప్రజాఉద్యమంగా మార్చి ప్రతిఒక్కరూ కనీసం ఒకమొక్కను నాటి, దానిని పరిరక్షించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాను మరింత పచ్చదనంతో నింపేందుకు అందరూ కృషిచేయాలని పేర్కొన్నారు. "నేటిమొక్క రేపటి జీవనాధారం, పర్యావరణ పరిరక్షణకోసం ప్రతీఒక్కరూ మొక్కలునాటి వాటిని సంరక్షించడం సామాజిక బాధ్యతగా భావించాలని స్పష్టంచేశారు. చెట్లను నాటడం ద్వారా కాలుష్యాన్ని, భూతాపాన్ని తగ్గించవచ్చని, ప్రజలను భాగస్వాములను చేస్తూ వన మహోత్సవం కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు. సమీక్ష సమావేశంలో డీఆర్డీఓ భాస్కర్, డీపీఓ వెంకట్ రెడ్డి, ఎక్సైజ్‌ఎస్పీ అనిత, ఎఫ్ఆర్ఓ భాస్కర్, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి

**- నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

జనగామ, జూన్ 11 ప్రభాతవార్త:



నిరుపేదలకు నీడకల్పించాలన్నా ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్లనిర్మాణాలు వేగవంతం అయ్యేలా క్షేత్రస్థాయిలో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. గురువారం జిల్లాసమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీకాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇళ్లనిర్మాణాల పురోగతిపై గృహనిర్మాణ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని ఆయా మండలాల వారీగా సమీక్షిస్తూ, అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాకు మంజూరైన 5755ఇళ్లకు గాను 87.5శాతంతో 5037ఇళ్లకు గ్రౌండింగ్ పూర్తయ్యిందని తెలిపారు. ఇంజనీరింగ్ అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, క్షేత్రస్థాయిలో ప్రతిరోజూ పర్యటించి, నిర్మాణాలు వేగవంతం అయ్యేలా తగుచర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి వారం 20ఇళ్లను తుదిదశకు పురోగతిలోకి తీసుకురావాలన్నారు. ఇసుక, గ్రావెల్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేవని, అయినప్పటికీ నిర్మాణాలు ఎందుకు ఇంత ఆలస్యంగా జరుగుతున్నాయని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ప్రశ్నించారు. ప్రతిరోజూ ఎన్నిఇళ్లు పూర్తి అవుతున్నాయన్న అంశం మీద సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. జిల్లాలోని అన్ని నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పీడీ మాతృనాయక్, డిఈలు, ఏఈలు, ఇతర సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



# నేషనల్ అడ్వెంచర్‌క్యాంపుకు ఎంపికైన ఎన్‌సీసీ విద్యార్థి మైపాల్

జనగామ టౌన్, జూన్ 11 ప్రభాతవార్త :



ఏబీవీ ప్రభుత్వ డిగ్రీకళాశాల (అటానమస్) జనగామలో డిగ్రీఫైనల్ ఇయర్ చదువుతున్న 10వ బెటాలియన్ ఎన్‌సీసీ విద్యార్థి సిహెచ్.మైపాల్, బి.కామ్ తృతీయ సంవత్సరం జాతీయ అడ్వెంచర్ క్యాంప్‌కు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థికి ఈనెల 12వతేదీ నుండి 20వ తేదీవరకు ఉత్తరాఖండ్‌రాష్ట్రం, ఉత్తర కాశిలోని నెహ్రూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్‌లో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్‌సీసీ ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వలక్షణాలు, దేశభక్తి వంటి ఉన్నత విలువలు అలవడుతాయని పేర్కొన్నారు. అదేవిధంగా ఎన్‌సీసీ కెడెట్లకు భారతసైన్యంలో అగ్నివీర్ ద్వారా డైరెక్ట్ ప్రవేశ అవకాశాలు లభించడంతోపాటు నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లో కూడా అవకాశాలు ఉంటాయని తెలిపారు. జాతీయ అడ్వెంచర్‌క్యాంప్‌కు ఎంపికైన మైపాల్‌ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.కె.శ్రీనివాస్, ఎన్‌సీసీ ఆఫీసర్ పీడీ డా.టి.కల్యాణి, అధ్యాపకులు, అధ్యాపకేతరులు విద్యార్థులు అభినందించారు.

# అభివృద్ధి సమీక్షకు అధికారులు-ప్రజాప్రతినిధుల డుమ్మా..!

**- సర్వసభ్య సమావేశంలో వెలుగుచూసిన ఉదాసీనత**



బచ్చన్నపేట, జూన్ 11 ప్రభాతవార్త:

గ్రామాల అభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారానికి కీలకవేదికగా భావించే మండల సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు, పలుశాఖల అధికారులు గైర్హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది. గురువారం బచ్చన్నపేట ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశం ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యధోరణికి అద్దంపట్టింది. సమావేశానికి అధ్యక్షత వహించిన ఎంపీడీవో లావణ్య మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వసంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు సమర్థవంతంగా చేరాలంటే పరస్పర సహకారం తప్పనిసరి అని పేర్కొన్నారు. అయితే మండలపరిధిలోని 26గ్రామ పంచాయతీలలో కేవలం 8మంది సర్పంచులు మాత్రమే సమావేశానికి హాజరుకావడం విమర్శలకు తావిచ్చింది. మిగిలిన 18మంది సర్పంచులు గైర్హాజరు కావడంతో గ్రామాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం కోల్పోయినట్లయిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. సమావేశానికి హాజరైన సర్పంచులు తమగ్రామాల్లో నెలకొన్న తాగునీరు, పారిశుద్ధం, రహదారులు, విద్యుత్ తదితర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన అధికారులు పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీఇచ్చారు. ఇదిలా ఉండగా, పలు శాఖల అధికారులు కూడా సమావేశానికి గైర్హాజరు కావడం గమనార్హం. గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చించాల్సిన సమావేశాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కాకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల అభివృద్ధికి నిధులు, సమస్యల పరిష్కారంపై చర్చించే ఇలాంటి కీలక సమావేశాలకు ప్రజాప్రతినిధులు దూరంగా ఉండటం బాధాకరం. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పలువురు గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారుల పైన,అధికార పార్టీ మట్టి మాఫియా దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

నర్సంపేట,జూన్ 11,ప్రభాతవార్త

అధికారుల పైన,అధికార పార్టీ మట్టి మాఫియా దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామనిబిఆర్ఎస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కల్లపల్లి రవీందర్ రావు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతస్థాయి ప్రజాప్రతినిధులు ఉన్నత స్థాయి అధికారులు కుమ్మక్కై నిబంధనలకు విరుద్ధంగా అక్రమ దందాలను ప్రోత్సహిస్తూ కిందిస్థాయి ఉద్యోగులను బలి చేస్తున్నారన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా అధికార పార్టీ నాయకులు నిబంధనలకు విరుద్ధంగా అధికారులను బెదిరించి అనుమతుల పేరుతో మట్టి దంద కొనసాగిస్తున్నారన్నారు.అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇరిగేషన్,రెవెన్యూ అధికారులను



బెదిరించి భయభ్రాంతులకు గురిచేసి అక్రమంగా అనుమతులను పొంది మట్టి దందా చేస్తున్నారన్నారు.నిబంధనలు పాటించాలని అడిగిన అధికారుల పైన ఈ రకంగా విచ్చలవిడిగా దాడులు చేస్తున్నారన్నారు.ఈ ప్రభుత్వంలో అధికారులకే రక్షణ లేదు సాధారణ ప్రజల పరిస్థితి ఏమిటని ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నామన్నారు.బుధవారం మాదన్నపేట గ్రామ జిపిఓ అధికారి నరసింహస్వామి పైన విచక్షణ రహితంగా దాడి చేసిన మట్టి మాఫియా బాధ్యులను తక్షణమే శిక్షించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్,రెవిన్యూ ,ఇంజనీరింగ్,పోలీస్, ఉన్నత స్థాయి అధికారులు నిన్న జరిగిన సంఘటన పైన విచారణ జరిపించి భవిష్యత్తులో అధికారులకు భద్రత కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.నర్సంపేట నియోజకవర్గంలో రోజురోజుకు మితిమీరుతున్న మట్టి మాఫియా ఆగడాలను అరికట్టకపోతే భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ ప్రత్యక్షంగా పోరాటాలు నిర్వహిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

# సత్తుబండలవుతున్న బాలకార్మిక చట్టాలు

### -బాల్యం బ్రతుకు మారేదెన్నడో..!
### -నేడు ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం

నర్సంపేట- ప్రభాతవార్త

దేశానికి స్వతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు దాటుతున్నప్పటికి భారత దేశంలో బాల కార్మిక వ్యవస్థ ఇంకా కొనసాగుతూనే ఉంది. బాల కార్మికుల రక్షణ కోసం ప్రవేశపెట్టిన చట్టాలు సత్తుబండలుగా మారుతున్నాయి. దేశం శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంతో గణనీయమైన



అభివృద్ధి సాధించినప్పటికి ఇంకా అనేక రంగాలలో బాల్యం బ్రతుకు చిద్రమవుతూనే ఉంది. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 12న నిర్వహిస్తారు. బాల కార్మిక వ్యవస్థ వల్ల పిల్లలు, విద్య, రక్షణ సంతోషకరమైన బాల్యాన్ని కోల్పోతున్నారని ప్రపంచానికి తెలియజేయడమే ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశం భారత దేశంలో పేదరికం, నిరుద్యోగం, వలసలు, సామాజిక అసమానతలు వంటి కారణాల వల్ల అనేక మంది పిల్లలు చిన్న వయసులోనే కఠినమైన పనుల్లో నిమగ్నమవుతున్నారు. ఈ పరిస్థితిని మార్చి ప్రతి పిల్లవాడికి విద్య, రక్షణ కల్పించాలనే అవసరాన్ని ఈ రోజు గుర్తు చేస్తుంది. ప్రమాదకరమైన, దోపిడితో కూడిన బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు చట్టాలు ఉన్నప్పటికి పిల్లల సమగ్రాభివృద్ధికి ఈ చట్టాలు ఏ మాత్రం దోహదం చేయడం లేదు. ప్రపంచ వ్యాప్తంగా బాలకార్మిక వ్యవస్థ సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంచడం, ప్రభుత్వాలు, సంస్థలు ఈ సమస్య నిర్మూళన కోసం సమిష్టిగా కృషి చేయడానికి ప్రోత్సహించడం కోసం ఈ దినం ప్రధాన లక్ష్యం అప్పటి నుంచి ప్రతి సంవత్సరం జూన్ 12న



ప్రపంచ దేశాలు బాలకార్మిక వ్యవస్థపై కార్యక్రమాలు, ర్యాలీలు, చర్చలు విద్యా కార్యక్రమాలు, బాలల హక్కులకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహిస్తాయి. 2002లో ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని మొదటిసారిగా నిర్వహించారు. 2015లో యునైటెడ్ నేషన్స్ ఆమోదించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలని పిలుపునిచ్చారు. 2021లో బాలకార్మిక వ్యవస్థ నిర్మూళనకు ప్రపంచ వ్యాప్తంగా మరింత బలమైన చర్యలు తీసుకోవాలని ప్రకటించారు.



బాల కార్మిక వ్యవస్థ అంటే పిల్లల శారీరక, మానసిక సామాజిక అభివృద్ధికి హాని కలిగించే విధంగా వారిని పనుల్లో నిమగ్నం చేయడం. హోటల్లు, టీకొట్టులు, కిరాణ దుకాణాలు, గ్యారేజీలు, నిర్మాణ పనులు, వ్యవసాయ క్షేత్రాలు, గృహ పనులు, చిన్న పరిశ్రమలు వంటి అనేక రంగాలలో పిల్లలను పనిచేయిస్తున్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులలో అధికరణ 21ఏ ప్రకారం ఆరు నుంచి 14 సంవత్సరాల పిల్లలకు ఉచిత, నిర్భంద విద్య హక్కును కల్పించారు. అధికారణం 24 ప్రకారం 14 సంవత్సరాల లోపు పిల్లలను ప్రమాదకరమైన పనుల్లో నియమించడం నిషేదం. అధికరణం 39(ఈ), ఎఫ్ ప్రకారం పిల్లలను దోపిడి నుంచి రక్షించి వారి సమగ్రాభివృద్ధికి అవకాశాలు కల్పించాలి. బాల కార్మిక వ్యవస్థ నిర్వహించడానికి చట్టాలు, బాలక కిషోర కార్మిక చట్టం, 1986(2016) సవరణ ప్రకారం 14 సంవత్సరాల లోపు పిల్లలను ఏ పనిలో నియమించకూడదు. అదేవిధంగా 14 నుంచి 18 సంవత్సరాల కిషోరులను ప్రమాదకరమైన పనుల్లో నియమించకూడదు. 2009




విద్యాహక్కు చట్టం ప్రకారం ఆరు నుంచి 14 సంవత్సరాల పిల్లలకు ఉచిత, నిర్భంద విద్యను అమలు చేయాల్సి ఉంది. ఈ చట్టం ప్రకారం భారత దేశంలో బాల కార్మిక వ్యవస్థకు కారణాలు పేదరికం, తల్లిదండ్రుల నిరక్షరాస్యత, కుటుంబ అప్పులు, వలసలు, పాఠశాల మధ్యలో మానివేయడం, బాలల హక్కులపై లేకపోవడం బాలకార్మిక వ్యవస్థ వల్ల నష్టాలు ఏమిటంటే విద్యకు దూరమవ్వడం, ఆరోగ్య సమస్యలు ఎదురు కావడం, శారీరక, మానసిక వికాసం దెబ్బతినడంతో బాల్యాన్ని కోల్పోతున్నారు. ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం ప్రతి పిల్లవాడికి సురక్షితమైన బాల్యం, నాణ్యమైన విద్య, మంచి భవిష్యత్ కల్పించాల్సిన బాధ్యత మనపై ఉంది. బాల కార్మిక వ్యవస్థ నిర్మూళనలో ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, పాఠశాలలు, తల్లిదండ్రులు, సమాజంలో ఉన్న ఇతర సంస్థలు కలిసి పనిచేయాలి. పిల్లల స్థానం పాఠశాలలో, ఆట స్థలంలో ఉండాలి. బాలకార్మిక వ్యవస్థను నిర్మూళించి ప్రతి బిడ్డకు విద్యరక్షణ, సంతోషకరమైన బాల్యాన్ని అందిస్తూ పిల్లల చేతుల్లో పనిముట్టు కాకుండా పుస్తకాలు ఉంచాల్సిన బాధ్యత ఈ పాలకులపై ఉందని చెప్పవచ్చు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

దుగ్గొండి,జూన్ 11,ప్రభాతవార్త

మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.గురువారం మృతుడి కుటుంబాన్ని సర్పంచ్ పెండ్యాల రాజు పరామర్శించి ఎలా మృతి చెందారు వివరాలు అడిగి తెలుసుకున్నారు.మనోధైర్యం కల్పించారు.మృతుడి కుటుంబానికి 5వేల రూపాయాలు అందజేశారు.ఈ పరామర్శలో ఉపసర్పంచ్ కట్టయ్య, జంగరంగా రెడ్డి,నాయకులు నర్ర రమణారెడ్డి,నల్ల శ్యాంసుందర్‌రెడ్డి,నాతి వెంకటేశ్వర్లు,గోవిందు అనితర వీందర్, జనార్ధన్‌రెడ్డి,అశోక్,రాము, రాధికర త్నాకర్ రెడ్డి,స్వప్న రమేష్, నర్సయ్య,సతీష్,రాజిరెడ్డి, సాయిరెడ్డి, బాల్ రెడ్డి, రాజిరెడ్డి,రమేష్,రవీందర్,మురారి,సాంబయ్య,రాజు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



నెక్కొండ,జూన్ 11,ప్రభాతవార్త

మండలంలోని పెద్దకొర్పొల్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మట్టే ప్రభాకర్ రవళి గార్ల కుమార్తెల నూతన వస్త్ర ఫల పుష్పలంకరణ కార్యక్రమానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుసంగని సూరయ్య,మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్,మాజీ జెడ్పిటిసి లావుడియా సరోజ హరికిషన్ నాయక్,మండల నాయకులు కట్కూరి నరేందర్ రెడ్డి,కారింగుల సురేష్ గౌడ్,పొడిసెట్టి సత్యం,దేవనబోయిన వీరభద్రం,ఈదునూరి వెంకన్న,గ్రామ మాజీ సర్పంచ్ పాషా,పార్టీ అధ్యక్షులు బాదావత్ శోభన్,ఉపసర్పంచ్ రాజ మహేందర్,కీర్తి నిత్యానందం,కోడూరు వీరస్వామి, జంపాల లక్ష్మణ్,బాదావత్ బద్య తదితరులు పాల్గొన్నారు.

## మెను ప్రకారం పౌష్టికాహారం అందించాలి



దుగ్గొండి,జూన్11,ప్రభాతవార్త

విద్యార్థులకు మెను ప్రకారం పౌష్టికాహారం అందేవిధంగా చేయాలని మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. హై స్కూల్లో గురువారం పరిశుభ్రతతో ఆరోగ్యకరమైన బడిపిల్లల భోజన తయారి విధానం ప్రధానోపాధ్యాయులకు వంట సహాయకులకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.వంట చేసే వారు యూనిఫామ్ ధరించాలన్నారు .కూరగాయాలు బియ్యం శుభ్రత గూర్చి వివరించారు.వంట దినుసుల జాగ్రత్త నిల్వ చేసే గదులను వాటిపై అవగాహన కల్పించారు.విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తే ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి, జ్యోతిలక్ష్మీ,భార్గవి, కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు అచ్చయ్య,అమంచ రవికుమార్,శ్రీనివాస్, రాజయ్య,చిల్ఫిత,తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

దుగ్గొండి,జూన్ 11,ప్రభాతవార్త




గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి,మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు.మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్ ఆధ్వర్యంలో గురువారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ముందుగా ప్రధాన రహదారులగుండా ర్యాలీ చేశారు.ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలకు మీ పిల్లలను బడిలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.సర్కారు పాఠశాలల్లో చదువుకుంటే ఉచిత విద్య, మధ్యాహ్న భోజనం, రవాణా సౌకర్యం, పాఠ్యపుస్తకాలు, ఉపకార వేతనం, అందిస్తుందన్నారు. పదవ తరగతి వార్షిక పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. నాణ్యమైన విద్యను అందేవిధంగా చేస్తామన్నారు. విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా చేయాలన్నారు. ప్రతి తరగతిలో డిజిటల్ తరగతులు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అచ్చయ్య, రాజయ్య, తిరుపతిరెడినడ, అమంచ రవికుమార్, శ్రీనివాస్, ఐలయ్య, మహేష్, ఎస్కె అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# లూటీ బిఆర్ఎస్ మళ్ళీవస్తోంది జాగ్రత్త

సింగరేణి అదోగతి పాలు చేస్తున్న కాంగ్రెస్
బిఆర్ఎస్, కాంగ్రెస్ కు
కార్మికులే బుద్ధి చెప్పాలి....
సింగరేణి కోల్ మెన్స్ కార్మిక సంఘం రాష్ట్ర
అధ్యక్షులు అప్పాని శ్రీనివాస్

**భూపాలపల్లి, జూన్ ll, ప్రభాతవార్త** సింగరేణి సంస్థను గత పది ఏళ్లపాటు డ్యూటీ చేసిన టిఆర్ఎస్ మళ్లీ కార్మికుల వద్దకు వస్తుందని అదేవిధంగా సింగరేణి సంస్థను అధోగతి పాలు చేస్తున్న కాంగ్రెస్ సైతం మభ్య పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నందున ఆ రెండు పార్టీలకు కార్మికులు బుద్ధి చెప్పాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు అప్పని శ్రీనివాస్ కోరారు. భూపాలపల్లి ఏరియా బి ఎం ఎస్ కార్యాలయంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు వెలబోయిన సుజెందర్ అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో సింగరేణి కోల్ మెన్స్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు అప్పాని శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ.. ప్రస్తుత గత ప్రభుత్వాల లు కార్మికులను సింగరేణి ఏ విధంగా దోపిడి చేశాయో వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సింగరేణికి రావాల్సిన



బకాయిలు పదిరెట్లకు పైగా పెరగడం నాటి బిఆర్ఎస్ పార్టీ నేటి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వాల దోపిడీ అవినీతి కార్మిక సంస్థ వ్యతిరేక చర్యల నిర్లక్ష్యానికి నిదర్శనం. ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలకు వేల కోట్ల రూపాయలు రాయల్టీ, పన్నులు మరియు ఇతర చెల్లింపుల రూపంలో రాష్ట్ర ఖజానాకు ఆదాయం అందిస్తున్నప్పటికీ, సింగరేణి అభివృద్ధి, ఉపాధి కల్పన సంస్థ విస్తరణ కొత్త బొగ్గు బ్లాకుల సాధనపై ప్రభుత్వాలు తగిన శ్రద్ధ చూపలేదు. 2012లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సింగరేణి బకాయిలు కేవలం రూపాయలు 3,670 కోట్లు ఉండగా, 2014-2023 మధ్య బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అవి రూపాయలు 30,286 కోట్లకు పెరిగాయి. పార్లమెంట్‌లో బొగ్గు గనుల సవరణ చట్టానికి మద్దతు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు, నేడు అదే చట్టాన్ని వ్యతిరేకిస్తూ కార్మికులను తప్పుదోవ పట్టించడం దురదృష్టకరం. సింగరేణి కోల్ మెన్స్ కార్మిక సంఘం బి ఎం ఎస్ యూనియన్ పలు డిమాండ్లు ప్రభుత్వం ముందుట ఉంచింది . సింగరేణికి రావాల్సిన 53,000 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి. కొత్త బొగ్గు బ్లాకులు, గనుల సాధనకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి. సింగరేణిలో కొత్త ఉద్యోగాలను కల్పించి యువతకు ఉపాధి అవకాశాలు పెంచాలి. రాజకీయ జోక్యం, అవినీతికి సింగరేణిని దూరంగా ఉంచాలి. కార్మికుల హక్కులు, సంస్థ భవిష్యత్తును రక్షించాలి. సింగరేణి మనుగడ, కొత్త బొగ్గు బ్లాకుల సాధన, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం బి ఎం ఎస్ తన పోరాటాన్ని మరింత ఉధృతంగా కొనసాగిస్తుంది అన్నారు. ఈ సమావేశంలో వెలబోయిన సుజెందర్ బ్రాంచి ఉపాధ్యక్షులు , కేంద్రకమిటి పంద్రాల మల్లయ్య రాసకట్ల నర్సింగరావు , కాదారి శంకర్, డి నారాయణ ,పని రమేష్, ఒరం లక్ష్మణ్ , కొత్తూరి మల్లేష్ ,కటకం శ్రీనివాస్, అల్లం శ్రీనివాస్ ,పునీత్ రావు ,చిట్యాల ప్రవీణ్ ,రాజు నాయక్ , దేవర సమ్మయ్య , కార్యకర్తలు పాల్గొన్నారు.




## అధికారుల సేవలు ప్రశంసనీయం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బదిలీపై వెళ్లిన ఉన్నత అధికారులకు ఘన సన్మానం



**భూపాలపల్లి, జూన్ ll, ప్రభాతవార్త** జిల్లాలో సుదీర్ఘకాలం పనిచేసి ప్రజలకు ఉత్తమ సేవలందించిన అధికారుల పనితీరు ఎంతో ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం బదిలీపై ఇతర జిల్లాలకుబదిలీపై వెళ్లిన జిల్లా రవాణ శాఖ అధికారి మహమ్మద్ సంధాని, క్వాలిటీ కంట్రోల్ ఈఈగా వెళ్లిన భూపాలపల్లి డివిజన్ ఈఈ బసవ ప్రసాద్ గౌడ్, పరకాల ఉద్యాన అధికారిగా నియమితులైన జిల్లా ఉద్యాన అధికారి సునీల్ కుమార్ లను ఇల్లందు క్లబ్ హౌస్ లో ఘనంగా సన్మానించారు. జిల్లా ఉన్నతాధికారులకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు బదిలీపై వెళ్లుతున్న అధికారులను శాలువాలతో సన్మానించి, వారి సేవలను కొనియాడారు. జిల్లాలో విధులు నిర్వహించిన కాలంలో వారు అందించిన సేవలు విశేషమైనవని, ప్రజల సమస్యల పరిష్కారంలో చూపిన నిబద్ధత ప్రశంసనీయమని కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తులో కూడా తమ తమ కొత్త బాధ్యతల్లో అదే విధమైన కృషి కొనసాగించాలని, ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. అధికారులు తమ సేవా కాలంలో సహకరించిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. బదిలీపై వెళ్లిన అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆత్మహత్యకు పాల్పడిన మహిళ కుటుంబానికి సాయం

గణపురం, జూన్ 11 ప్రభాత వార్త,

గణపురం మండల కేంద్రానికి చెందిన మహిళ ఆత్మహత్యకు పాల్పడగా ఆమె కుటుంబానికి స్వచ్ఛంద సంస్థలు చేయూతనందించాయి. కొలెపాక కావ్య పురుగుల మందు సేవించి మృతి చెందిన విషయం తెలిసిందే. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో హెల్ప్ టు నీడ్, అమ్మ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి సాయం అందించాయి. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి 25 కిలోల బియ్యం ఒక నెలకు సరిపడే నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, ఆమె పిల్లలకు మనోధైర్యం కల్పించేందుకు తమ సంస్థలు ఎల్లప్పుడూ అండగా



ఉంటాయని భరోసా ఇచ్చారు. గ్రామ ప్రజలు స్వచ్ఛంద సంస్థల ఈ సేవలను అభినందిస్తూ, ఇలాంటి సమయాల్లో ముందుకు వచ్చి సాయం చేయడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బొల్లి బాబు గణపురం మండలం ఆర్ఎంపీ పిఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు దౌడు రమేష్ సెగ్గం శ్రీనివాస్ జెన్ కో కానిస్టేబుల్స్ గణపురం మండల పెద్దలు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా హెల్ప్ టూ నీడీ , లక్ష్మి అమ్మ ఫౌండేషన్ సేవలు

గణపురం,జూన్ 11,ప్రభాత వార్త,



సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలుస్తూ హెల్ప్ టూ నీడీ - లక్ష్మి అమ్మ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థలు విశిష్ట సేవలను అందిస్తున్నాయి. ఈ రెండు సంస్థలు సంయుక్తంగా గాంధీనగర్ గ్రామాన్ని దత్తత తీసుకుని గత నెల రోజులుగా గ్రామంలోని నిరుపేద కుటుంబా లకు బియ్యం, నిత్యావసర సరుకులు ఇతర అవసరమైన సహాయాన్ని అందిస్తూ మానవత్వాన్ని చాటుతున్నాయి. ఈ సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామానికి చెందిన నిరుపేద మహిళలు సెగ్గం విజయలక్ష్మి, పూరెళ్ల అమృతమ్మ కుటుంబాలకు ఒక్కొక్కరికి సుమారు రూ.5 వేల విలువైన నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సహాయం ద్వారా ఆయా కుటుంబాలకు కొంత ఉపశమనం కలిగిందని గ్రామస్థులు తెలిపారు. ఈ సందర్భంగా గాంధీనగర్ గ్రామ సర్పంచ్ డా. ఇంజపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, లాభాపేక్ష లేకుండా సేవాభావంతో పనిచేస్తున్న హెల్ప్ టూ నీడీ, లక్ష్మి అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులను అభినందించారు. గ్రామంలోని పేద ప్రజల అవసరాలను గుర్తించి వారికి చేయూతనందించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. అలాగే సమాజ సేవ పట్ల ఆసక్తి ఉన్న దాతలు, పారిశ్రామిక సంస్థలు, సి ఎస్ ఆర్ నిధులు అందించే సంస్థలు ముందుకు వచ్చి ఈ స్వచ్ఛంద సంస్థలకు సహాయం అందించాలని కోరారు. తద్వారా సేవా కార్యక్రమాలను మరింత విస్తరించి, ఎక్కువ మందికి మేలు చేకూర్చే అవకాశం ఉంటుందని తెలిపారు. నిరుపేదల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని హెల్ప్ టూ నీడీ లక్ష్మి అమ్మ ఫౌండేషన్ చేపడుతున్న సేవలు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాయని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో డైరెక్టర్ సెగ్గం శ్రీనివాస్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భూపాలపల్లి ఎస్సైగా పవన్ కుమార్

భూపాలపల్లి, జూన్ 11, ప్రభాతవార్త

భూపాలపల్లి ఎస్సైగా పవన్ కుమార్ గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు భూపాలపల్లి ఎస్సైగా పనిచేసిన సాంబమూర్తిని బదిలీ చేయగా ఆయన స్థానంలో మహాదేవపూర్ ఎస్సైగా పనిచేస్తున్న పవన్ కుమార్ ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ బదిలీ చేశారు. కాగా గురువారం ఆయన పదవి బాధ్యతలు చేపట్టగా తోటి ఉద్యోగులు అధికారులు స్వాగతం పలికే అభినందనలు తెలిపారు.



## పదవి విరమణ ఉద్యోగికి ఘన సన్మానం

భూపాలపల్లి, జూన్ 11, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని సివిల్ విభాగంలో పనిచేస్తున్న పంప్ ఆపరేటర్ శ్రీనివాసరావు గురువారం ఉద్యోగ విరమణ చేయగా తోటి ఉద్యోగులు అధికారులు ఘనంగా సన్మానం చేశారు. గురువారం ఉద్యోగ విరమణ చేసిన జీదర శ్రీనివాసరావును శాలువా కప్పి సన్మానం చేసి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ బ్రాంచ్ నాయకులు బోయిన వెంకటస్వామి, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ శ్రీనివాస్, గుండా రమేష్ , యాల రవి తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**భూపాలపల్లి, జూన్ ll, ప్రభాతవార్త** తనపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని భూపాలపల్లి 26వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ దుర్గం రాధ సానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈనెల 10న పట్టణంలోని కృష్ణ కాలనీ క్వార్టర్స్ లో భూపాలపల్లి మున్సిపాలిటీ పాలకవర్గం ఆధ్వర్యంలో 7, 26 వార్డులకు సంబంధించిన ప్రజా పాలన ప్రగతిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో కొంతమంది టిఆర్ఎస్ కు చెందిన మహిళలు సభకు హాజరై తమపై దుష్ప్రచారం చేయటంతో పాటు సమావేశానికి సంబంధించిన వీడియో లను సోషల్ మీడియాలో ప్రచారం చేయడం జరిగిందన్నారు. సోషల్ మీడియాలో ప్రచారం చేసిన వీడియోలు తప్పుగా ఉన్నాయని తనపై తప్పుడు ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు కౌన్సిలర్ దుర్గం రాధ కోరారు.



# నేరాల నియంత్రణకు కృషిచేయాలి

**-సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**-జిల్లా ఎస్పీ శబరీష్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



జిల్లాలో నేరాల నియంత్రణకు పోలీస్ అధికారులు కృషిచేయాలని జిల్లా ఎస్పీ శబరీష్ అన్నారు. గురువారం టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ సేవల సామర్థ్యాన్ని పెంపొందించేందుకు సిసిటిఎన్ఎస్‌ను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ఫిర్యాదు అందిన వెంటనే ఆలస్యం చేయకుండా ఆన్‌లైన్ ఎంట్రీ చేయాలని, దర్యాప్తు, పురోగతి, నిందితుల వివరాలు, కేసు స్థితిగతులను సకాలంలో అప్‌డేట్ చేయాలన్నారు. మహబూబాబాద్ జిల్లాను మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయాలని, గంజాయి విక్రేతలు, రవాణాదారులు, మాదకద్రవ్యాలకు సంబంధించిన నేరస్థులపై నిరంతర నిఘా కొనసాగించాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించి కార్డన్ సెర్చ్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలలో భద్రత భావం తీసుకరావాలని సూచించారు. రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలన్నారు. మన ఊరు-మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన గ్రామసభల్లో కేవలం ఒక్కరోజే 119 గ్రామపంచాయతీలు, 9వార్డులలో సర్పంచ్‌లు, వార్డు కౌన్సిలర్లు, గ్రామపెద్దలు కలిసి రోడ్డు భద్రత, మత్తుపదార్థాల నిర్మూలన, సీసీ కెమెరాల ఏర్పాటు, గంజాయి రహిత గ్రామాల నిర్మాణం తదితర అంశాలపై తీర్మానాలను ఆమోదించడం పట్ల ఎస్పీ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లాలో పలు కేసుల్లో నిందితులకు శిక్షలు పడేందుకు సమర్థవంతంగా పనిచేసిన కోర్టు డ్యూటీ అధికారులను ఎస్పీ అభినందించి ప్రోత్స హకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పిలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## అక్రమ రోడ్డును తొలగించిన అధికారులు

**-మత్స్యసంఘం ఫిర్యాదుకు స్పందన**

మహబూబాబాద్ టౌన్, జూన్11,ప్రభాతవార్త:

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని బంధం చెరువులో అక్రమంగా చేపట్టిన రోడ్డు నిర్మాణాన్ని అధికారులు అడ్డుకొని జెసిబి సహాయంతో తొలగించారు. వివరాల్లోకి వెళితే జిల్లా మత్స్య పారిశ్రామిక సహాకార సంఘం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించగా తహశీల్దారు రాజేశ్వర్, ఇరిగేషన్ ఏఈ భరత్, టౌన్ సీఐ రఘుపతి రెడ్డి, 19వ వార్డు కౌన్సిలర్ చిదిరాల అరుణలు జెసిబి సహాయంతో రోడ్డును తొలగించారు. చెరువులను ఎవరైనా ఆక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. చెరువులకు ఎఫ్‌టిఎల్ హద్దులు నిర్ణయించి చెరువులను కాపాడుతామని మత్స్య సహకార సంఘానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు నంగని అశోక్, మానుకోట గంగపుత్ర ఫిషర్‌మాన్ సంఘం అధ్యక్షులు దేశపోయిన రాధకృష్ణ, కొప్పు వీరన్న, ఉపేందర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేయాలి

**-ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్**

మహబూబాబాద్ టౌన్, జూన్11,ప్రభాతవార్త:



రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేయాలని ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ అన్నారు. గురువారం క్యాంపు కార్యాలయంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న పథకాలపై రైతులకు అవగాహన కల్పించాలని, అలాగే రైతులు వరికొయ్యలను కాల్చకుండా చూడాలన్నారు. అదేవిధంగా ప్రతి రైతుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్‌లో ఎమ్మెల్యే స్వయంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయచంద్ర, ఏడిఏ శ్రీనివాసరావు, ఆయా మండలాల అధికారులు, విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## నైపుణ్యాభివృద్ధి శిక్షణకు ధరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ టౌన్, జూన్11.1

మహబూబాబాద్ జిల్లాలోని మైనార్టీ నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ, ఉపాధి కల్పించుటకై ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీల సంక్షేమ అధికారి నాగలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణలో ఏఐ, మిషన్ లెర్నింగ్ డేటా సైన్స్, డాటా, డిజిటల్ బిజినెస్ తదితర డిమాండ్ ఆధారిత కోర్సులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. అర్హత, ఆసక్తిగలవారు ఈ నెల 15లోపు జిల్లా మైనార్టీ అధికారి కార్యాలయంలో ధరఖాస్తులు అందజేయాలని, పూర్తి వివరాలకు 9182540680నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## రాకేష్‌రెడ్డి ఈ-క్లాస్ యాప్ లాంచ్‌ను విజయవంతం చేయాలి

**-మాజీ మంత్రి రెడ్యానాయక్**

మరిపెడ, జూన్11,ప్రభాతవార్త:



నిరుద్యోగ యువతకు ఉచితంగా నాణ్యమైన పోటీ పరీక్షల శిక్షణ అందించేందుకు రూపొందించిన రాకేష్ రెడ్డి ఈ-క్లాసెస్ యాప్ లాంచ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ మంత్రి రెడ్యానాయక్ పిలుపునిచ్చారు. గురువారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఏనుగుల రాకేష్‌రెడ్డి ఆధ్వర్యంలో రూపొందించిన యాప్ ద్వారా విద్యార్థులు, నిరుద్యోగ యువత వీడియో తరగతులు, నిరుద్యోగ యువత వీడియో తరగతులు, స్టడీ మెటీరియల్, మాక్ టెస్టులు, నిపుణుల మార్గదర్శకత్వాన్ని ఉచితంగా పొందవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 9676016807 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో నేడు బయ్యారంలో భారీ ప్రదర్శన

**-తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అశోక్ పిలుపు**

బయ్యారం, జూన్11,ప్రభాతవార్త:



పెంకు కార్మికుల వేతనాలు పెంచేవరకు ఉద్యమం ఆగదని నేడు బయ్యారంలో భారీ ప్రదర్శన నిర్వహించనున్నట్లు సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమొక్రసి రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పెంకు ఫ్యాక్టరీల యజమానులు వారి ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న కార్మికులను శ్రమదోపిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యంత్రాలు వచ్చిన నాటి నుండి కార్మికులకు సరిగా పని దొరకడం లేదని దాన్ని ఆసరా చేసుకున్న ఫ్యాక్టరీల యాజమాన్యం నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి మాయమాటలు చెప్పి వారితో రాత్రింబవళ్లు పనిచేయిస్తూ శ్రమదోపిడికి పాల్పడుతున్నారన్నారు. దీనికి నిరసనగా చేపట్టిన భారీ ప్రదర్శనలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## దశదిన కర్మలో పాల్గొన్న బయ్యారం సర్పంచ్

బయ్యారం, జూన్11,ప్రభాతవార్త:



బయ్యారం పంచాయతీ 7వ వార్డు సభ్యులు ఎట్టి సరిత తండ్రి బచ్చలి వెంకన్న దశదిన కర్మలో సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్, ఉపసర్పంచ్ ఏనుగుల ఉమ, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొని వెంకన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దినేని వెంకటేశ్వరరావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు పెద్దినేని శాంత, శీలం సరోజన, బట్టు ఉమాదేవి, బానోత్ సునిత, నందగిరి భద్రయ్య, తాటి జనార్దన్, కంకటి నారాయణ, పులి మల్లయ్య, ఆకునూరి సూర్యనారాయణ, నందిపాటి భవాని, నిమ్మల సోమిరెడ్డి, పందిరి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట గ్రంథాలయాన్ని అభివృద్ధి చేయాలి

**-చైర్మన్‌కు సర్పంచ్ ప్రవీణ్‌నాయక్ వినతి**

బయ్యారం, జూన్11,ప్రభాతవార్త:



బయ్యారం మండలం కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ గురువారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డిని జిల్లా గ్రంథాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గంధంపల్లి, కొత్తపేట పంచాయతీలో నిరుపయోగంగా ఉన్న గ్రంథాలయాన్ని అభివృద్ధి చేసి ఈ ప్రాంత యువతి,యువకులకు ఉపయోగపడేలా పాత భవనాన్ని అభివృద్ధి చేసి అందులో పుస్తకాలను అందుబాటులోకి తెచ్చి గ్రంథాలయాల ఆధునికీకరణ, మౌలిక వసతులు కల్పించి పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే ఈ ప్రాంత యువకులకు సహకరించాలని కోరారు. అనంతరం గ్రంథాలయ చైర్మన్‌ను శాలువాతో సత్కరించారు. సర్పంచ్ వెంట వార్డు సభ్యులు శ్రీనివాస్, కిషన్, నాగమ్మ, మదన్, రాందాస్, రాము తదితరులు ఉన్నారు.

## నేడు రాకేష్‌రెడ్డి ఆన్‌లైన్ క్లాస్ మొబైల్ యాప్ ప్రారంభం

మహబూబాబాద్ రూరల్, జూన్11,ప్రభాతవార్త:



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని ఆర్టిగార్డెన్ ఫంక్షన్ హాల్లో నేడు ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాకేష్‌రెడ్డి ఆన్‌లైన్ క్లాస్ మొబైల్ యాప్‌ను ప్రారంభించనున్నట్లు ఏనుగుల రాకేష్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ యాప్ ద్వారా పోటీపరీక్షలకు సంబంధించిన రికార్డెడ్ వీడియోలు, స్టడీ మెటీరియల్, ప్రాక్టిస్ కంటెంట్ ఉచితంగా అందుబాటులో ఉంటుందన్నారు. యాప్ ఆవిష్కరణలో యాప్ వినియోగంపై డెమో, రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉంటుందని విద్యార్థులు, నిరుద్యోగ యువత పెద్దఎత్తున పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## నిధుల దుర్వినియోగంపై విచారణ జరుపాలి.

### మాజీ సర్పంచ్ బొడ్డం సోమేశ్వరి చంద్రారెడ్డి.

నెల్లికుదురు, జూన్ 11(ప్రభాత వార్త) :
మండలంలోని సీతారాంపురం గ్రామంలో గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం జరిగాయంటూ, వాటిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొడ్డం సోమేశ్వరీ చంద్రా రెడ్డి, గ్రామస్థులతో కలిసి ఎంపీడీఓ సింగారపు కుమార్ కు గురువారం ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పాలక వర్గం కనీసం చేయని పనులకు అక్రమంగా సుమారు రూ"4.17లక్షలు రికార్డులు చేయించుకొని బిల్లులు తీసుకొన్నారని అన్నారు . ఎంబి రికార్డ్ సర్పంచ్ పేరుతో అయినప్పటికీ, ఆగ్రామ కారోబార్ అకౌంటులోకి సంబంధిత అమౌంట్ తెప్పించుకోవటంలో ఆంతర్యం ఏమిటన్నారు. నిధుల విషయంలో అక్రమాలు జరుగుతున్నా అధికారులు స్పందించటం లేదన్నారు. సమగ్ర విచారణ జరిపి బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని అన్నారు .
విషయం అడగడానికి వచ్చిన తమపై ఎంపీవో దురుసుగా ప్రవర్తించడం సరికాదన్నారు

విచారణ జరిపించి చర్యలు తీసుకుంటాం...
ఎంపీడీఓ సింగారపు కుమార్.
సంబంధించిన విషయం పట్ల పై అధికారులతో సమగ్ర విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకుంటాం
ప్రొసీజర్ ప్రకారమే పని చేశా...
ఎంపీవో బానోత్ పద్మ.
ఈ విషయం పై ఎంపీఓ ను వివరణ కోరగా నేను ఎవరిపై దురుసుగా ప్రవర్తించలేదని ప్రొసీజర్ ప్రకారమే పనులు చేస్తున్నానని, తనకు ఎవరిపై వ్యక్తిగత ద్వేషాలు లేవన్నారు. పిఆర్ ఏఈ ఎంబి రికార్డ్ ప్రకారంగానే తాను పని చేశానన్నారు. నోట్ ఫైల్ పై ఉన్న సంతకాల ఆధారంగా తాను ప్రొసీజర్ ప్రకారంగా పనులు చేశానన్నారు



# తొర్రూరు వార్త



## రైతులకు ఉచితంగా ఎరువులు విత్తనాలను అందించాలి

### అఖిలభారత రైతు కుల సంఘం జిల్లా అధ్యక్షులు సాయన్న

నరసింహుల పేట జూన్ 11 (ప్రభాతవార్త)
ఈ వానాకాలం సీజన్లో రైతులకు ఎలాంటి కొరత లేకుండా విత్తనాలు ఎరువులు వ్యవసాయ పరికరాలను ఉచితంగా రైతులకు అందించాలని




గురువారం రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కార్యాలయంలో అందజేశారు తాసిల్దార్ అందుబాటులో లేకపోవడంతో డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రాన్నిఅందజేశారు ఈ సందర్భంగా రైతు అఖిలభారత రైతు కుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల సాయన్న మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం ఎరువులు విత్తనాలు అందించి నకిలీ విత్తనాలు నకిలీ మందులను విక్రయించిన వారిపై చర్య తీసుకోవాలని రైతు భరోసా పంట పెట్టుబడి సాయం తక్షణమే అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు అనిల్ కుమార్ సురేష్ వీరన్న పరుశరాములు శ్రీనివాస్ వెంకన్న వీరన్న నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో రాజీపడండి

### కేసులకు శాశ్వత ముగింపు పలకండి

### పసర ఎస్ ఐ తాజుద్దీన్

గోవిందరావుపేట ప్రభాతవార్త
గొడవలు వద్దు... రాజీలు ముద్దు. వివాదాలు పెంచుకుంటే జీవితకాలం కొనసాగుతాయి. కలిసుందామనుకుంటే ఇప్పుడే సమసిపోతాయి" అని పసర ఎస్ఐ తాజుద్దీన్ ఘాటుగా హెచ్చరించారు.ఉచిత న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జూన్ 10 నుండి 20 వరకు జాతీయ లోక్ అదాలత్ జరగనుంది. కోర్టుల చుట్టూ ఏళ్ల తరబడి తిరిగి, డబ్బు, సమయం వృధా చేసుకోవడం కంటే, ఈ 10 రోజుల్లో ఉచితంగా, ఒకే రోజులో కేసులు క్లోజ్ చేసుకునే సువర్ణ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఏ కేసులు రాజీ అవుతాయి...పోలీసు కేసులు, చిన్న అపరాధాలు, సివిల్ వివాదాలు, కుటుంబ తగాదాలు, ఆస్తి పంచాయతీలు, వినియోగదారుల ఫిర్యాదులన్నీ లోక్ అదాలత్‌లో పరిష్కారం అవుతాయి. యాక్సిడెంట్ కేసులు,నష్టపరిహారం తేల్చుకోవచ్చు కొట్టుకున్న కేసులు,పాత పగలు మర్చిపోవచ్చున్నారు.చీటింగ్ కేసులు,డబ్బు వాపసు మాట్లాడుకోవచ్చు అలాగే,వివాహ బంధ వివాదాలు,విడాకులు లేదా కలిసి ఉండడం తేల్చుకోవచ్చు,చిన్న దొంగతనం కేసులు, మనసు మార్చుకునే అవకాశంఎందుకు లోక్ అదాలత్ మేలు, ఎస్సై.తాజుద్దీన్ సూటిగా చెప్పారు: "కోర్టులో గెలిచినా బంధాలు ఓడిపోతాయి. లోక్ అదాలత్‌లో రాజీపడితే కేసుతో పాటు మనశ్శాంతి కూడా దొరుకుతుంది. ఇక్కడ అయ్యే రాజీకి తిరుగు అప్పీల్ ఉండదు. ఒక్క పైసా ఖర్చు లేదు. లాయర్ల ఫీజులు కట్టక్కర్లేదు."ఏం చేయాలి,మీపై గానీ, మీకు తెలిసిన వాళ్లపై గానీ కేసులు ఉంటే వెంటనే స్థానిక న్యాయస్థానం లేదా పోలీస్ స్టేషన్‌కు వెళ్లండి. ఫిర్యాదుదారు, ముద్దాయి ఇద్దరూ ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలి. ఇద్దరూ ఒప్పుకుంటే అక్కడికక్కడే కేసు అంగీకారంతో విరమణ చేసుకోవచ్చన్నారు.ఈ అవకాశం మళ్లీ మళ్లీ రాదు. పగలు పెంచుకోవడం మాని, రాజీ మార్గంలో నడవండి" అని తాజుద్దీన్ గట్టిగా సూచించారు.




## 4వ వార్డులో పారిశుధ్య పనుల పరిశీలన

మరిపెడ, జూన్11, ప్రభాతవార్త:
మరిపెడ మున్సిపాలిటి పరిధిలోని 4వ వార్డులో గురువారం చేపట్టిన పారిశుద్ధ్య పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి



పరిశీలించారు. వార్డులో కొనసాగుతున్న పరిశుభ్రత కార్యక్రమాలు, చెత్త తొలగింపు, డ్రైనేజీ శుభ్రత తదితర పారిశుధ్య పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు పారిశుద్ధ్య పనులను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరేష్‌రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ పాషా, వార్డు కౌన్సిలర్ పానుగోతు రాములు, సిబ్బంది పాల్గొన్నారు.

## హెల్త్ సబ్ సెంటర్ కోసం ఎమ్మెల్యే వినతి సర్పంచ్ వీర ప్రతాప్ టోనీ

కారేపల్లి జూన్ 11 ప్రభాతవార్త
మండల కేంద్రమైన సింగరేణి గ్రామంలో ప్రత్యేక హెల్త్ సబ్ సెంటర్ భవనం లేకపోవడంతో గ్రామ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా వైద్య సేవల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రమంలోఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ గురువారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు వినతి పత్రం అందజేశారు. సింగరేణి గ్రామం భరత్ నగర్ కాలనీ లో హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరారు . స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి సింగరేణిలో హెల్త్ సబ్ సెంటర్ అవసరాన్ని గుర్తించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులకుప్రతిపాదనలు పంపాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూగ్రామ ప్రజల ఆరోగ్య సమస్యలను అర్థం చేసుకుని సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే చొరవతో త్వరలోనే సింగరేణికి హెల్త్ సబ్ సెంటర్ మంజూరై ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఎమ్మెల్యే కు కారేపల్లి గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.



## గంజాయి సేవిస్తున్న 5 గురు అరెస్టు, 3 పరారీ

పాల్వంచ, జూన్ 11 (ప్రభాత వార్త):
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధిలోని లక్ష్మీ దేవిపల్లి గ్రామపంచాయతీలో పోలీసులు గంజాయి సేవిస్తున్న వారిపై దాడులు నిర్వహించారు.స్థానికుల సమాచారం మేరకు చేపట్టిన ఈ దాడుల్లో పోలీసులు మొత్తం 8 మందిని అదుపులోకి తీసుకున్నారు.అనంతరం వారిలో 5 మందిపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించగా,మిగిలిన 3 మంది పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.నిందితుల వద్ద నుంచి సుమారు 2 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మార్కెట్ ధర ప్రకారం స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.1 లక్ష ఉంటుందని, ఒక కిలో గంజాయి ధర సుమారు రూ.50 వేల వరకు ఉంటుందని స్థానిక ఎస్సై బి.సురేష్ తెలిపారు

## పాఠశాలలను పరిశీలించిన ఎంపీడీవోమౌలిక వసతులపై ఆరా

కారేపల్లి జూన్ 11 ప్రభాతవార్త
ఈనెల 15వ తేదీ నుండి సింగరేణి మండలంలో ప్రారంభం అవుతున్న క్రమంలో పాఠశాలల్లో మౌలిక వసతుల ఏర్పాటుపై ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్ గురువారం పరిశీలించి పలు సూచనలు చేశారు. మండల పరిధిలోని అప్పాయి గూడెం దుబ్బ తండా పాత కమలాపురం పాఠశాలలో సందర్శించారు. పాఠశాలలను శుభ్రం చేయడంతో పాటు టాయిలెట్స్ ఇతర సదుపాయాలను పరిశీలించారు. పాఠశాలలకు సంబ ంధించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు నీరు సరఫరా అవుతుందా లేదా చూడాలని ఆయా పంచాయతీల కార్యదర్శులు పంచాయతీ సిబ్బందికి సూచించారు. ఇటీవల గాలి దుమారాల ప్రభావంతో పాఠశాల పరిసరాల్లో ఏమైనా చెట్ల కొమ్మలు విరిగి పడితే వాటిని తొలగించాలని ఆదేశించారు.

## పదిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు పురస్కారం

కారేపల్లి: జూన్ 11 ప్రభాత వార్త
సింగరేణి మండలం మాణిక్యారం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన ఈ విద్యా సంవత్సరం పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, ఫస్ట్ క్లాస్ మార్కులు సాధించిన విద్యార్థులు భూక్యా మధుమతి, ఆంగోత్ శృతిక, సెకండ్ క్లాస్ మార్కులు సాధించిన డి. శంకర్ లను గురువారం ఖమ్మంలోని టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వారి ఆధ్వర్యంలో అధ్యక్షుడు తాండ్ర రాంప్రసాద్ రావు విద్యార్థులకు శాలువాలు కప్పి షీల్డు అందించి సన్మానించారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ నాయక్, విద్యార్థుల తల్లిదండ్రులు భూక్యా రాంబాబు, ఆంగోత్ శోభన్ ,డి. కనకమ్మలను సైతం సన్మానించారు. ఈ సందర్భంగా తాండ్ర రాంప్రసాద్ రావు మాట్లా డుతూ పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉత్తమ ప్రతిభా పురస్కారాలను అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి అల్లిక రామకృష్ణ, సంస్థ సభ్యులు, పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగంలో అపార అవకాశాలపై పూర్వ విద్యార్థి ఉపన్యాసం

*అశ్వారావుపేట రూరల్, జూన్ 11 ప్రభాతవార్త:*

స్థానిక వ్యవసాయ కళాశాలలో 1990 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థి హరీష్ ఆర్వి "బి.ఎస్‌సి. (అగ్రికల్చర్) విద్యార్థులకు విస్తృతమైన అవకాశాలు" అనే అంశంపై గురువారం అతిథి ఉపన్యాసం నిర్వహించారు. ఈ



సందర్భంగా హరీష్ ఆర్వి వ్యవసాయ రంగంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న అనేక ఉద్యోగ, వ్యాపార, పరిశోధన, అభివృద్ధి అవకాశాల గురించి విద్యార్థులకు వివరించారు. వ్యవసాయ పట్టభద్రులు తమ వృత్తి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే ప్రవర్తనా నైపుణ్యాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, మేనేజీరియల్ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇతరులతో కాకుండా మీతో మీరు పోటీ పడండి" అని ప్రేరణనిచ్చారు. అలాగే "వ్యవసాయ కళాశాల, అశ్వారావుపేట శ్రీహరికోట లాంటిది. ఇక్కడి నుంచి విద్యార్థులు రాకెట్‌లా ఉన్నత శిఖరాలను అధిరోహించడం వారి సంకల్పం, కృషిపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం డాక్టర్ హేమంత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించగా డాక్టర్ శిరీష, శ్రావణ్ కుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్ల గట్టు నెంబర్ రహదారికి మహర్దశ

### దశాబ్దాల రహదారి సమస్యకు పరిష్కారం మరమ్మతు పనులు ప్రారంభించిన సర్పంచ్ జాయ్ లూసీ

*కామేపల్లి, జూన్ 11 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల గట్టు నెంబర్ భూములకు వెళ్లేందుకు సరైన రహదారి లేక అన్నదాతలు దశాబ్దాలుగా ఇక్కట్లకు గురవుతున్నారు. ముఖ్యంగా వ్యవసాయ పనుల ప్రారంభ సీజన్‌లో రైతులు దారి సమస్యతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. రైతుల కష్టాలను గుర్తించిన గ్రామ పంచాయతీ పాలకవర్గం స్పందించింది. పంచాయతీ సాధారణ నిధులతో రహదా రి మరమ్మతులు చేపట్టాలని నిర్ణయించారు. గురువారం సర్పంచ్



జాటోత్ జాయ్ లూసీ రహదారి మరమ్మతు పనులను ప్రారంభించారు. దశాబ్దాల కల నెరవేర నుండడంతో గట్టు నెంబర్ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రహదారి పూర్తయితే వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు, యం త్రాల తరలింపునకు ఇబ్బందులు తొలగి పోతాయని అన్నదాతలు ఆనందం వ్య క్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రేగళ్ల ఉమ , వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తీర్థాల చిదంబర రావు, శతకోటి స త్యనారాయణ, కోల లక్ష్మీ ్మనారాయణ, కోల వెంకటేశ్వర్లు, ప్రభాకర్ రావు, శతకోటి హనుమంతరావు, తూము వెంకటేశ్వర్లు త దితరులు పాల్గొన్నారు.



## సాయిబాబ ఆలయానికి రిక్షా వితరణ

*దమ్మ పేట, జూన్ 11 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని మందలపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న సాయిబాబా ఆలయానికి మాజీ ఎంపీటీసీ దేవరపల్లి అజయ్ కుమార్ తన సొంత ఖర్చులతో రిక్షాను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట




నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ట్రస్ట్ వారికి రిక్షాను అందజేశారు. ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ సాయిబాబా ఆలయ అవసరాలకు, స్వామివారి నిత్య సేవలకు ఈ రిక్షా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా ముందుకొచ్చి స్వచ్ఛందంగా రిక్షాను బహూకరించిన ఎంపిటిసి దేవరపల్లి అజయ్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కాసిని శ్రీను, వెలుగోటి మహేష్, అబ్దుల్ జిన్నా, దండాబత్తుల కాంతారావు, దొద్దుల వెంకన్న, మడిపల్లి పోలరాజు, కొండ్రముచ్చు నాగరాజు, కోళ్ళు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో న్యాయసేవా అధికార కమిటీ సమావేశం

*దమ్మ పేట, జూన్ 11 ప్రభాతవార్త:*

దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం మండల న్యాయ సేవా అధికార కమిటీ సమావేశంను స్థానిక జూనియర్ సివిల్ కోర్టు కమ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ జడ్జి బి భవాని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జీ భవాని మాట్లాడుతూ జీవితంలో




వెళ్ళకూడనివి రెండు ప్రదేశాలు ఏమిటంటే పోలీస్ స్టేషన్, కోర్టు అని అన్నారు. పోలీస్ స్టేషన్ లో ఎఫ్.ఐ.ఆర్ నమోదు అయ్యి కోర్టు కెళ్ళే విషయంలో చిన్న చిన్న విషయాలకు కేసులు పెట్టుకునే పరిస్థితి తగ్గించుకుంటే మానసికంగా ఒత్తిడి తగ్గించుకున్న వారు అవుతారు అని అన్నారు. తప్పు చేసిన వారు పతనం అవుతారు అదే వారికి పెద్ద శిక్ష అన్నారు. 3 నెలలకు ఒకసారి లోక్ అదాలత్ నిర్వహిస్తాం అన్నారు. జూన్ 20 న నిర్వహించే లోక్ అదాలత్ లో రాజీ అయ్యే కేసులు కానీ, చిన్నపాటి ఫైన్ లతో అయ్యే కేసులు ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలను లైంగికంగా దురుద్దేశ్యంతో వారిని తాకిన, మరి ఏ ఇతర పనులు చేపట్టినా వారి పై పెద్దలకు మాత్రమే కాకుండా మైనర్లకు కూడా పోక్సో కేసు నమోదు అవుతుందన్నారు. దీనికి బాధితురాలి తల్లి తండ్రులు కూడా అవసరం ఉండదు అని బాధితరాలు చెప్పిన సాక్ష్ ్యంతో కేసు నమోదు అవుతుందన్నారు. అనంతరం దమ్మపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గొంది మురళి మోహన్ మాట్లాడుతూ దమ్మపేట కోర్టు రావడంలో రాజేంద్ర ప్రసాద్ చేసిన సేవలను గుర్తు చేశారు. లీగల్ సర్వీస్ తీసుకురావడంలో జడ్జి భవాని కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి, అదనపు సబ్ ఇన్స్పెక్టర్ బాలస్వామి, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, దాసరోజు సరిత రామారావు, ఉయ్యాల లక్ష్మీ ్మనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఉప సర్పంచ్ ను సన్మానించిన ఎమ్మెల్యే

*తల్లాడ జూన్ 8: ప్రభాతవార్త*

మండల పరిధిలోని మంగాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమై దయానంద్ సర్పంచ్ ఉప సర్పంచ్ ను సన్మానించారు ఈ సందర్భంగా కార్యాలయాన్ని కలియతిరిగి పాలకవర్గాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ డి నాగ నరసింహారావు ఉపసర్పంచ్ చింటూ ఎంపీడీవో ఎస్ శ్రీధర్ రాజు సర్పంచులు మోనిక గుర్రం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు






## ప్రైవేటు ఆసుపత్రిలో డిఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ

### ఆపరేషన్ థియేటర్‌ను సీజ్ చేసిన అధికారి

*గూడూరు, జూన్ 11, ప్రభాతవార్త*

గూడూరులోని మహబూబాబాద్ రోడ్డులో నిర్వహిస్తున్న ఓ ప్రైవేటు ఆసుపత్రిని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్ తన సిబ్బందితో కలిసి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ ఆసుపత్రిలో ఓ మహిళకు అనుమానిత గర్భస్రావ ఆపరేషన్ జరిగిందంటూ అందిన సమాచారం నేపథ్యంలో డిఎంహెచ్ఓ ఈ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆసుపత్రి



ఆపరేషన్ థియేటర్‌ను డిఎంహెచ్ఓ సీజ్ చేసారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చెన్నారావుపేట మండలం పుల్లయ్యబోడు తండాకు చెందిన ఓ మహిళకు ఈ ఆసుపత్రిలో అనుమానాస్పద కుటుంబ నియంత్రణ ట్యూబెక్టమీ ఆపరేషన్ జరిగిందని, పేషంట్ వరంగల్ జిల్లా పరిధి గ్రామానికి చెందిన వారు కావడం వల్ల వివరాల కోసం ఆ జిల్లా వైద్యాధికారికి లేఖ రాస్తామని, వారి ద్వారా అందిన డాక్యుమెంట్లు పరిశీలించి పేషెంట్ గర్భవతా కాదా నిర్ధారణ చేసుకున్న తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అప్పటి వరకు ఈ ఆసుపత్రి ఆపరేషన్ థియేటర్‌ను సీజ్ చేస్తున్నట్లు డిఎంహెచ్ఓ తెలిపారు. ఆసుపత్రి రికార్డులను, పేషెంట్ కేసు షీట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో ఇంచార్జి పిఓఎంహెచ్ఎన్ డాక్టర్ విరాజిత, డిప్యూటీ డిఎంహెచ్ఓ రాజ్‌కుమార్, లోక్య, ప్రశాంత్, మనోహర్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మహిళకు చేసింది ట్యూబెక్టమీ ఆపరేషన్ మాత్రమేనని వేరే ఏమీ కాదని ప్రైవేటు ఆసుపత్రి వైద్యుడు సురేందర్ విలేకరులకు తెలిపారు.

## అత్యాచారానికి పాల్పడిన దోషినీ కఠినంగా శిక్షించాలి

*దమ్మ పేట రూరల్ జూన్ 11 ప్రభాతవార్త :*

ఖమ్మంలో చిన్నారిపై జరిపిన హత్యాచార నిందితుడిని కఠినంగా శిక్షి ంచాలని బిజెపి పార్టీ గిరిజన మోర్చా ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖమ్మం నగరంలో మానవత్వాన్ని మంటగలిపేలా, అత్యంత పశుప్రవృత్తితో ఒక చిన్నారిపై హత్యాచార సంఘటన తీవ్ర దిగ్భ్రాంతిని, మానసిక క్షోభను కదిలించిందని, పసిపాపను భవనం పైనుంచి కిందకు తోసి హత్య చేసిన తీరు సమాజం తలదించుకునేలా ఉందన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తు సమాజంలో మహిళలు, ముఖ్యంగా పసిపిల్లలపై జరుగుతున్న దారుణాలు, చట్టాల అమలు రాష్ట్ర ప్రభుత్వం తీరుపై రక్షణ వ్యవస్థలపై తీవ్ర ఆందోళనలను రేకెత్తిస్తున్నాయని అమాయకపు చిన్నారి ప్రాణాలను బలిగొన్న ఈ ఘటనలో నిందితుడిని వెంటనే కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు కారం రత్నకుమారి, ఆళ్ల సుజాత, తంబళ్ల నాగేంద్ర, బీజేపీ సీనియర్ నాయకులు గుడా ముత్యాలరావు, దారా నాగేశ్వరావు , పూచి ప్రసాద్ , దారా మోహన్ రావు, సత్య నారాయణ, భూషణం, సాయి, నాగు తదితరులు పాల్గొన్నారు.

# చెరువును కొల్లగొడుతున్న మట్టి మాఫియా

### ఫిర్యాదులు చేసినా స్పందించని అధికారులు.. అనుమతులు లేకుండానే యథేచ్ఛగా తవ్వకాలు

**ఆత్మకూర్, ప్రభాతవార్త జూన్ 11:**

ఆత్మకూరు మండలం పెద్దాపూర్ పెద్ద చెరువులో అక్రమ మట్టి, మొరం దోపిడీ బహిరంగంగానే కొనసాగుతోంది. ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండానే చెరువులోని మట్టి, మొరంను ట్రాక్టర్ల ద్వారా తరలించి ఇతర ప్రాంతాల్లో అధిక ధరలకు విక్రయిస్తూ కొందరు అక్రమార్కులు లక్షలు ఆర్జిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గురువారం కూడా చెరువులో నుంచి భారీగా మట్టి, మొరం తరలింపు కొనసాగింది. ఈ విషయమై గ్రామస్తులు పలుమార్లు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అక్రమ రవాణా బహిరంగంగా జరుగుతున్నా అధికారులు ఎందుకు అడ్డుకోవడం లేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ప్రతి ఎండాకాలంలో చెరువుల మట్టిని దోచుకుని సొమ్ము చేసుకునే మట్టి మాఫియాకు కాసుల వర్షం కురుస్తోందని, అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ దందా యథేచ్ఛగా సాగుతోందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం



చేస్తున్నారు. ఈ విషయమై ఇరిగేషన్ ఏఈ వాసంతిని వివరణ కోరగా, చెరువులో మట్టి తరలింపునకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. అక్రమంగా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లను అడ్డుకుని బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

## కమలాపూర్ మార్కెట్ చైర్మన్ ఝాన్సీరాణికి "నారి శక్తి" అవార్డు

**కమలాపూర్: ప్రభాతవార్త.**

రాజకీయ, రైతు సేవా రంగాల్లో విశేష కృషి చేస్తున్న మహిళలను గుర్తించి సత్కరించే క్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్‌కు "నారి శక్తి" అవార్డు లభించింది. దేశవ్యాప్తంగా సేవా రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన "భారత్ కి అన్మోల్" సంస్థ ఈ అవార్డును ప్రదానం చేసింది. హైదరాబాద్ గ్రీన్ పార్క్ హోటల్ మేరీ గోల్డ్ వేదికగా జరిగిన కార్యక్రమంలో దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో క్రియాశీలకంగా పనిచేస్తున్న 40 మంది మహిళలను ఎంపిక చేసి సన్మానించారు. తెలంగాణ నుంచి రాజకీయ మరియు రైతు సేవా విభాగం కింద ఝాన్సీ రాణి ఈ పురస్కారానికి ఎంపికయ్యారు. అవార్డు అందుకున్న అనంతరం మాట్లాడిన ఝాన్సీ రాణి, మహిళలు కేవలం గృహ బాధ్యతలకే పరిమితం కాకుండా రాజకీయాలు సహా అన్ని రంగాల్లో పురుషులతో



సమానంగా రాణించాలని పిలుపునిచ్చారు. తన సామాజిక, రైతు సేవా కార్యకలాపాలను గుర్తించి ఈ స్థాయి గౌరవం కల్పించినందుకు "భారత్ కి అన్మోల్" సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు, మహిళలకు అండగా నిలిచేందుకు తన ప్రయత్నాలను మరింత ముమ్మరం చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.

## బాబా మందిరంలో ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్‌కు విశేష స్పందన

**జూన్ 11, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్**

: హనుమకొండ సాయిబాబా మందిరంలో ఉచిత మొబైల్ హెల్త్ క్యాంపుకు విశేష స్పందన లభించింది అని సాయిబాబా టెంపుల్ ధర్మకర్త నిమ్మల శ్రీనివాస్ అన్నారు. ఫౌండేషన్, స్మైల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం బాబా మందిరంలో నిర్వహించిన ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్‌కు భక్తుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరాన్ని మందిర చైర్మన్ మతుకుమల్లి హరగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సిద్ధార్థ 74 మంది భక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన సుమారు రూ.6,000 విలువైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా రెండుసార్లు ఈ మొబైల్ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మందిర ధర్మకర్త, పీఆర్‌వో నిమ్మల శ్రీనివాస్ తెలిపారు. అదేవిధంగా మందిరంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి కూడా



భక్తుల నుంచి విశేష ఆదరణ లభించింది. భక్తులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం తమ లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త వెయ్యిగండ్ల రమేష్, స్మైల్ ఫౌండేషన్ ప్రతినిధులు నవీన్, సుప్రియ, యాదమ్మ, అలాగే మందిర సిబ్బంది రాజు, సాయి కృష్ణ, కవిత తదితరులు పాల్గొన్నారు. సేవే పరమో ధర్మః అనే భావనతో బాబా మందిరం ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత వైద్య సేవలు నిరంతరం అందించబడుతున్నాయి అని నిమ్మల శ్రీనివాస్ అన్నారు.

## కడిపికొండ రహదారి విస్తరణ పనులకు శ్రీకారం

**కాజిపేట్ మండల్ జూన్11(ప్రభాతవార్త)**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 44వ డివిజన్ కడిపికొండ గ్రామ శివారు నుంచి గ్రామానికి వచ్చే ప్రధాన రహదారి విస్తరణకు సంబంధించి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి, కేఆర్.నాగరాజు హన్మకొండ జిల్లా కలెక్టర్, ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్, చాహత్ బాజ్‌పాయ్, కుడా చైర్మన్, ఇనుగాల.వెంకట్రామిరెడ్డి తో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా రహదారి విస్తరణలో భాగంగా ఇళ్లను కోల్పోతున్న బాధిత కుటుంబాలతో ఎమ్మెల్యే, నాగరాజు మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అభివృద్ధి పనుల కారణంగా నష్టపోయే ప్రతి కుటుంబానికి ప్రభుత్వం తరఫున తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా, ఇళ్లు కోల్పోయే స్థలం ఉన్న కొంతమందికి కుటుంబాలకు ముందుగానే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన బాధితుల సమస్యలను కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. గతంలో, ప్రతిపాదించిన అంచనాల కంటే మరింత మెరుగైన ప్రణాళికతో రహదారి అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. రహదారికి ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు పెరిగిన అంచనా వ్యయంతో సమగ్ర అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఈ రహదారి అభివృద్ధి పనులను త్వరలోనే ప్రారంభించే విధంగా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అభివృద్ధి పనుల్లో ప్రజల సహకారం ఎంతో అవసరమని, కడిపికొండ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాజీపేట మండల పార్టీ అధ్యక్షుడు సారంపల్లి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కర్ర హరీష్ రెడ్డి, వెంకటరమణ గౌడ్, జక్కుల.సదానందం, రాజారపు. స్వామి, శ్రీనివాస్ రెడ్డి, కొడవటి.రవి, నీలం.రజినీ తో పాటు సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.



## ముల్కనూర్ బస్టాండ్ సందర్శించిన ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి

**భీమదేవరపల్లి:జూన్ 11 (ప్రభాతవార్త)**



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ ఆర్టీసీ బస్ స్టేషన్‌ను ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి గురువారం సందర్శించారు. బస్ స్టేషన్‌లోని మౌలిక సదుపాయాలు, ప్రయాణికులకు అందుతున్న సేవలను పరిశీలించిన ఆయన, బస్ స్టేషన్‌ను ఆధునిక హంగులతో అభివృద్ధి చేసేందుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, నాయకులతో మాట్లాడిన నాగిరెడ్డి, ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బస్ స్టేషన్ అభివృద్ధి ద్వారా ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ముల్కనూర్ సర్పంచ్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ గ్రామ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి, అశోక్ ముఖర్జీ , ఆర్టీసీఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీఏ అధికారుల ఆకస్మిక తనిఖీలు

**భీమదేవరపల్లి:జూన్ 11 ( ప్రభాతవార్త)**

రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేకంగా చేపట్టిన విజిలెన్స్ డ్రైవ్‌లో భాగంగా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో ఆర్టీఏ అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ అపర్ణ మాట్లాడుతూ ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకుండా, ఇన్సూరెన్స్, ట్యాక్స్ చెల్లించకుండా తిరుగుతున్న వాహనాలను గుర్తించి చర్యలు తీసుకోవడమే ఈ తనిఖీల ఉద్దేశమని తెలిపారు. పన్నులు ఎగవేస్తున్న వాహనదారులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తనిఖీల్లో పలు ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాల పత్రాలు పరిశీలించారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలకు జరిమానాలు విధించారు. అన్ని వాహనదారులు తప్పనిసరిగా వాహన పత్రాలు, లైసెన్స్, ఇన్సూరెన్స్ కాపీలు వెంట ఉంచుకోవాలని సూచించారు. ఈ తనిఖీల్లో జీఎంవీఐ వేణుగోపాల్, ఏం వీ ఐ శ్రావ్య, హోంగార్డులు పాల్గొన్నారు.

## టీపీసీసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలును కలిసిన జి.ఏ.ఎస్.ఎఫ్ ఫౌండర్

**ధర్మసాగర్, జూన్ 11 (ప్రభాతవార్త):**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన గంగారపు ఆదాము శాంతమ్మ ఫౌండేషన్ (జి.ఏ.ఎస్.ఎఫ్) వ్యవస్థాపక చైర్మన్ గంగారపు అజయ్ ఆదాం ఇటీవల తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా నియమితులైన ఎర్రవెల్లి స్వర్ణను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గంగారపు అజయ్ ఆదాం మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీన ధర్మసాగర్ మండల కేంద్రంలోని పునీత అంతోని వారి దేవాలయంలో గంగారపు ఆదాము శాంతమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఫాదర్ కొలంబో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మెడికేర్ జనరల్ హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహించనున్న మెగా ఉచిత వైద్య, ఆరోగ్య మరియు రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఎర్రవెల్లి స్వర్ణను ఆహ్వానించినట్లు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ మెగా ఆరోగ్య శిబిరంలో వివిధ విభాగాల వైద్య నిపుణులు పాల్గొని ఉచిత వైద్య పరీక్షలు, మందుల పంపిణీ, ఆరోగ్య సలహాలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలుమారి గోపాల్, పోలుమారి ప్రపుల్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు

## డిప్యూటీ రీజినల్ మేనేజర్ ( మెకానికల్ ) గా బాధ్యతలు స్వీకరించిన టి కిషన్ రావు

**జూన్ 11, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



ఆర్టీసీ వరంగల్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ ( మెకానికల్ ) గా టి. కిషన్ రావు గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు కరీంనగర్ స్టోర్స్ లో పర్చేజ్ ఆఫీసర్గా పనిచేసిన టి. కిషన్ రావు పదోన్నతి పై గురువారం తన ఛాంబర్ లో డిప్యూటీ రీజినల్ మేనేజర్ ( మెకానికల్ ) గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇంచార్జ్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ గా ఉన్న వరంగల్ 2 డిపో మేనేజర్ ఎం. రవిచందర్ వారికి బాధ్యతలు అప్పచెప్పారు . ఈ కార్యక్రమంలో వరంగల్ 2 డిపో మేనేజర్ ఎం. రవి చందర్ తోపాటు ఆర్ ఎం ఆఫీస్ ఎం.ఎఫ్. గోపాల్ రెడ్డి కూడా పాల్గొన్నారు .